## స్టార్టప్ క్వీన్స్..
## కొత్త ఆలోచనలతో దుమ్మురేపుతున్న మహిళా రాణులు

మొదటి పేజి తరువాయి

ఇప్పుడు మనం తెలుసుకుందాం.భారతీయ స్టార్టప్‌ల ప్రపంచం చాలా వేగంగా అభివృద్ధి చెందుతోంది. అందుకే భారతదేశం ప్రపంచంలోనే మూడవ అతిపెద్ద స్టార్టప్ పర్యావరణ వ్యవస్థగా నిలించింది. అధికారిక డేటాను పరిశీలించినట్లయితే.. జనవరి 15, 2025 నాటికి భారతదేశంలో 1.59 లక్షలకు పైగా స్టార్టప్‌లు డిపార్ట్‌మెంట్ ఫర్ ప్రమోషన్ ఆఫ్ ఇండస్ట్రీ అండ్ ఇంటర్నల్ ట్రేడ్ ద్వారా గుర్తింపు పొందాయి. ఈ స్టార్టప్‌లలో చాలా మంది మహిళలు తమ సత్తా చాటారు. నేడు వారిని భారతీయ స్టార్టప్‌ల ప్రపంచంలో రాణులు అని పిలుస్తారు.

ఆకాంక్ష విష్ణోయ్, సహ వ్యవస్థాపకురాలు:

ఆకాంక్ష బిష్ణోయ్ యెస్మదమ్ సహ వ్యవస్థాపకురాలు. కంపెనీకి అతి పిన్న వయస్కురాలై వెన్నెముకగా నిలిచారు. టెక్నాలజీ ఆధారిత సెలూన్ ఎట్ హోమ్ సర్వీస్ ప్రొవైడర్‌గా మంచి గుర్తింపు తెచ్చుకున్నారు. ఆకాంక్ష 4,500 కంటే ఎక్కువ మహిళా సేవా భాగస్వాముల నెట్‌వర్క్‌కు నాయకత్వం వహిస్తున్నారు. తద్వారా వారు ఆర్థిక స్వాతంత్ర్యం సాధిస్తున్నారు.

విదిత కొచ్చర్, జ్యువెల్‌బాక్స్ సహ వ్యవస్థాపకురాలు:

విదిత కొచ్చర్ తన సోదరుడితో కలిసి 2022లో జ్యువెల్‌బాక్స్‌ను స్థాపించారు. ఈ బ్రాండ్ అత్యాధునిక ఆభరణాలను అందుబాటులోకి తీసుకురావడం ద్వారా లగ్జరీని పునర్నిర్వచిస్తోంది. జ్యువెల్‌బాక్స్‌ను స్థాపించడానికి ముందు, ఆమె స్విగ్గీతో కూడా పనిచేశారు. ఈ కంపెనీ ప్రయోగశాలలో పెంచిన వజ్రాభరణాలను తయారు చేస్తుంది. ప్రయోగశాలలో సృష్టించిన వజ్రాలను తవ్విన వజ్రాల మాదిరిగానే గ్రేడింగ్ చేస్తారు.

మేఘనా అగర్వాల్, ఇండిక్యూబ్ సహ వ్యవస్థాపకురాలు:మేఘనా అగర్వాల్ ఫ్లెక్స్ స్పేస్ స్టార్టప్ ఇండిక్యూబ్ సహ వ్యవస్థాపకురాలు. ఈ రోజు భారతదేశంలో వాణిజ్య ఆస్తులకు నాయకత్వం వహిస్తున్న కొద్దిమంది మహిళలలో ఆమె ఒకరు. FY 24లో ఇండిక్యూబ్ మొత్తం ఆదాయం రూ. 867.6 కోట్లు. దీని నగదు EBIT రూ. 113.3 కోట్లు.

మీనాక్షి మీనన్, GenS వ్యవస్థాపకురాలు:

మీనాక్షి మీనన్ 2024లో GenS ను స్థాపించారు. ఇది 60 ఏళ్లు.. అంతకంటే ఎక్కువ వయస్సు ఉన్న వ్యక్తుల కోసం ఒక సాంకేతిక వేదిక. సీనియర్ సిటిజన్లకు వారి శారీరక, మానసిక, భావోద్వేగ, సామాజిక శ్రేయస్సు కోసం సాంకేతికతతో కూడిన మద్దతు వ్యవస్థను అందించడానికి మీనాక్షి GenS లైఫ్‌ను స్థాపించారు. ఈ వేదిక ఆరోగ్యం, సంరక్షణ సేవల నుండి ఆర్థిక ప్రణాళిక, సీనియర్-స్నేహపూర్వక ప్రయాణ ఎంపికల వరకు ప్రతిదీ అందిస్తుంది.

రుచికా గుప్తా - హెల్త్ క్లిక్ అవే వ్యవస్థాపకురాలు:

2022లో రుచికా గుప్తా స్థాపించిన హెల్త్ క్లిక్ అవే, హెల్త్ కోచ్‌ల కోసం ప్రపంచంలోనే మొట్టమొదటి AI-ఆధారిత మార్కెట్‌ప్లేస్. ఇది వ్యక్తిగతీకరించిన, బడ్జెట్-స్నేహపూర్వక వెల్నెస్ పరిష్కారాలను అందిస్తుంది. రుచిక ఆరోగ్య సమస్యలు ఆమె నిపుణుల సంరక్షణలో ఆహార ప్రణాళిక, రియల్-టైమ్ కోచింగ్, సులభమైన ట్రాకింగ్‌ను అందించే వేదికను సృష్టించడానికి ప్రేరేపించాయి.

ఫల్గుణి నాయర్, నైకా వ్యవస్థాపకురాలు:

ఫల్గుణి నాయర్ అందం-కేంద్రీకృత రిటైల్ బ్రాండ్ నైకా వ్యవస్థాపకురాలు. నాయర్ వ్యాపారం నేడు భారతదేశంలోని ప్రముఖ బ్యూటీ రిటైలర్లలో ఒగరుగా మంచి గుర్తింపు సంపాదించుకున్నారు. భారతదేశంలో బ్యూటీ మార్కెట్‌ను అభివృద్ధి చేయడంలో ఆమెదే కీలక పాత్ర.

## టన్నెల్ లోపల ఆక్సిజన్ లేదు.. రంగంలోకి రోబోలు..
## ఎస్ఎల్‌బీసీ వద్ద తాజా పరిస్థితి ఏంటి?

మొదటి పేజి తరువాయి

మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి వ్యాఖ్యానించారు. సొరంగంలో చిక్కుకున్న కార్మికుల ఆచూకీ కోసం, సహాయక చర్యల్లో ప్రపంచంలోని అత్యుత్తమ సాంకేతికతను వినియోగిస్తున్నట్టు వివరించారు. శనివారం ఉదయం అచ్చంపేట ఎమ్మెల్యే డా.చిక్కుడు వంశీకృష్ణతో కలిసి ఉత్తమ్ కుమార్ రెడ్డి టన్నెల్‌ను సందర్శించారు. వివిధ రంగాల నుంచి పనిచేస్తున్న రెస్క్యూ బృందాల ఉన్నతాధికారులతో సమీక్ష నిర్వహించారు.

పురోగతిపై ఆరా.. : సొరంగంలో చిక్కుకున్న కార్మికులను గుర్తించేందుకు ఇప్పటి ఉన్న పురోగతి గురించి అధికారులు మంత్రికి వివరించారు. జియోగ్రాఫికల్ సర్వే ఆఫ్ ఇండియా, క్యాడవర్ డాగ్ బృందం, ర్యాట్ మైనర్స్, రోబోటిక్ రంగాల నిపుణులతో ఇత్తమ్ చర్చించారు. సహాయక చర్యలు వేగంగా జరగకపోవడానికి గల కారణాలు, అడ్డంకులు, వాటిని అధిగమించడానికి చేపట్టాల్సిన చర్యలపై చర్చించారు.

సరిగా ఆక్సిజన్ లేదు.. :ఈ సందర్భంగా మంత్రి ఉత్తమ్ మాట్లాడుతూ.. సహాయక చర్యల్లో అవాంతరాలను అధిగమిస్తూ.. వేగంగా సహాయక చర్యలు కొనసాగుతున్నాయని చెప్పారు. సొరంగం లోపల సరిగ్గా ఆక్సిజన్ స్థాయి లేకపోవడం, నీరు అధికంగా ఊరటం, టీబీఎం లోహ శకలాలు, రాళ్లు, మట్టితో కూరుకుపోయి ఇబ్బందులు ఉన్నాయని వివరించారు. అయినా సహాయక చర్యలు కొనసాగించేందుకు ప్రభుత్వం కృతనిశ్చయంతో ఉందన్నారు.

అండగా ఉంటాం.. : రెస్క్యూ ఆపరేషన్ లో పనిచేసే కార్మికులు, అధికారులకు ప్రభుత్వం పూర్తి అండగా ఉంటుందని మంత్రి భరోసా ఇచ్చారు. త్వరగా కార్మికులను గుర్తించేందుకు ప్రపంచంలోని అత్యుత్తమ సాంకేతికతను వినియోగించుకోవాలని సూచించారు. ఎంత నిధులు ఖర్చు అయిన సరే ప్రభుత్వం భరించేందుకు సిద్ధంగా ఉందన్నారు. టీబీఎం శకలాలు రాళ్లు, మట్టి, నీళ్లలో కూరుకుపోయి ఉండటంతో.. రెస్క్యూ చేసే సిబ్బందికి కూడా ప్రమాదం జరిగే అవకాశం ఉందన్నారు.

రంగంలోకి రోబోలు.. : రోబోటిక్ నిపుణులతో సహాయక చర్యలు చేపట్టేందుకు రూ.4 కోట్లు ఖర్చు చేయనున్నట్లు మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి వెల్లడించారు. రోబోలను వెంటనే రంగంలోకి దింపాలని అధికారులను ఆదేశించారు. సహాయక చర్యలో అహర్నిశలు కష్టపడి పనిచేస్తున్న అధికారులు, నిపుణులు, సిబ్బందికి ధన్యవాదాలు చెప్పారు. తాను మళ్లీ 11వ తేదీన వస్తానని.. వీలైతే ముఖ్యమంత్రి కూడా ఇక్కడికి వస్తారని స్పష్టం చేశారు.

## ఉమెన్స్ డే రోజు దారుణం.. ఇజ్రాయెల్ టూరిస్ట్‌పై గ్యాంగ్‌రేప్

మొదటి పేజి తరువాయి

తుంగభద్ర ఎడమ ఒడ్డున నక్షత్రాలను చూడటానికి ఐదుగురు వ్యక్తులు వెళ్లారు. ముగ్గురు మహిళలు, ఇద్దరు పురుషులు ఉన్నారు. ఇందులో ఇద్దరు విదేశీయులు ఉన్నారు. ఒకరు అమెరికన్, ఇంకొకరు ఇజ్రాయెల్‌కు చెందిన మహిళ ఉన్నారు. గురువారం రాత్రి 11:30 గంటలకు కాలువ దగ్గర నక్షత్రాలను వీక్షిస్తుండగా.. దుండగులు బైక్‌పై వచ్చినట్లు బాధితులు పోలీసులకు తెలిపారు. జరిగిన ఘోరంపై 29 ఏళ్ల హోమ్‌స్టే యజమాని.. పోలీసులకు ఫిర్యాదు చేసింది. తాను.. మరో నలుగురు అతిథులతో కలిసి రాత్రి భోజనం తర్వాత తుంగభద్ర కాలువ చూసేందుకు వెళ్లామని.. కాలువ ఒడ్డున నక్షత్రాలు చూస్తుండగా బైక్‌పై వచ్చిన దుండగులు తమపై అత్యాచారానికి పాల్పడ్డారని.. అతిథులను కాలువలో తోసేశారని పేర్కొంది. అమెరికాకు చెందిన డేనియల్, మహారాష్ట్రకు చెందిన పంకజ్ అనే అతిథులు బయటకు రాగలిగారని.. ఒడిశాకు చెందిన బిబాష్ జాడ మాత్రం కనిపించలేదని ఫిర్యాదులో పేర్కొంది. ఫిర్యాదు ఆధారంగా పోలీసులు కేసు నమోదు చేసుకున్నారు. నిందితులు.. మహిళలను లక్ష్యంగా చేసుకున్నారని.. కొప్పల్ పోలీసు సూపరింటెండెంట్ అరసిద్ది తెలిపారు. ఇద్దరు మహిళలపై దాడి చేయడమే కాకుండా.. లైంగిక వేధింపులకు పాల్పడ్డారని ఫిర్యాదులో మహిళ పేర్కొన్నట్లు చెప్పారు. ప్రస్తుతం మహిళలు ప్రభుత్వాస్పత్రిలో కోలుకుంటున్నారని.. వారు కోరుకుంటే ప్రైవేటు ఆస్పత్రికి తరలిస్తామని చెప్పారు. నిందితులపై అత్యాచారం, సామూహిక అత్యాచారం, దోపిడీ కింద కేసులు నమోదు చేసినట్లు వెల్లడించారు. ఫిర్యాదు అందగానే వెంటనే చర్యలు తీసుకున్నట్లు చెప్పారు. ఇక నిందితులను గుర్తిం చామని.. రెండు ప్రత్యేక బృందాలు గాలిస్తున్నాయని వెల్లడించారు. నిందితులను త్వరలోనే అరెస్టు చేస్తామని హామీ ఇచ్చారు. అత్యాచారం జరిగిందా? లేదా? అని నిర్ధారించడానికి వైద్య పరీక్షలు నిర్వహించినట్లు తెలిపారు. ఇక కాలువలో తప్పిపోయిన పర్యాటకుడి కోసం ఫైర్ సిబ్బంది, పోలీసులు దర్యాప్తు చేస్తున్నట్లు చెప్పారు.

## మహిళలు అత్యవసర పరిస్థితిలో
## 181 టోల్ ఫ్రీ సేవలు వినియోగించుకోవాలి

మొదటి పేజి తరువాయి



శాంతి భద్రతల విషయంలో రాజీ పడేది లేదు.... మీ వెంటే మేముంటాం అంటూ మంత్రి భరోసా ఇచ్చారు. "వచ్చే ఆర్థిక సంవత్సరం నుండి రాష్ట్రంలో కోటి మందికి పైగా మహిళలకు దీపం-2 పథకం కింద ఉచిత గ్యాస్ కనెక్షన్లు ఇస్తాం. ఇప్పటికే 96.40 లక్షల మంది మహిళలకు ఉచిత గ్యాస్ అందిస్తున్నాం. ప్రభుత్వ పాఠశాలలు, వసతి గృహాలలో నాణ్యమైన బియ్యంతో మధ్యాహ్న భోజన పథకం అమలు చేస్తున్నాం. పార్లమెంట్ లో ప్రవేశపెట్టబోయే మహిళల అక్రమ రవాణా నిరోధక బిల్లుకు పూర్తిగా మద్దత్తిస్తాం. రాష్ట్రాన్ని పారిశ్రామికంగా అభివృద్ధి చేయడంతోపాటు మహిళలను పారిశ్రామికవేత్తలుగా తీర్చిదిద్దేలా ప్రత్యేక ప్రణాళిక రూపొందిస్తున్నాం" అని నాదెండ్ల వివరించారు. కాగా, ఈ కార్యక్రమంలో తొలుత రూ.131.82 కోట్ల చెక్కును మంత్రి డ్వాక్రా సంఘాల మహిళలకు అందజేశారు. అనంతరం డ్వాక్రా సంఘాల మహిళలు ఏర్పాటు చేసిన స్టాళ్లను మంత్రి పరిశీలించారు. ఈ కార్యక్రమంలో ఏలూరు ఎంపీ పుట్టా మహేశ్ కుమార్, జడ్పీ ఛైర్మన్ ఘంటా పద్మశ్రీ, ఏలూరు ఎమ్మెల్యే బడేటి రాధాకృష్ణయ్య(చంటి), నగర మేయర్ నూర్జహాన్ పెదబాబు, ఆర్టీసీ జోనల్ ఛైర్మన్ రెడ్డి అప్పలనాయుడు, జిల్లా కలెక్టర్ కె.వెట్రిసెల్వి, జాయింట్ కలెక్టర్ పి.ధాత్రిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## ఎవరైనా ఆడబిడ్డల జోలికి వస్తే అదే వారికి ఆఖరు రోజు: చంద్రబాబు

మొదటి పేజి తరువాయి



తన అర్ధాంగి భువనేశ్వరి వ్యాపారం చేసి డబ్బులు సంపాదిస్తున్నారని తెలిపారు. ఇంట్లో నాకు కూడా డబ్బులిచ్చే స్థాయికి భువనేశ్వరి ఎదిగారు అని చంద్రబాబు గర్వంగా చెప్పారు.

పోలీస్ 'శక్తి' యాప్ ప్రారంభించిన సీఎం చంద్రబాబు

మార్కాపురం కార్యక్రమంలో సీఎం చంద్రబాబు మహిళల భద్రత కోసం పోలీస్ శాఖ రూపొందించిన 'శక్తి' యాప్ ను ఆవిష్కరించారు. చేనేత ఉత్పత్తులకు ప్రాచుర్యం కల్పించేలా చేనేత రథాన్ని ప్రారంభించారు. ఈ-వ్యాపారి పోర్టల్ డెలివరీని కూడా చంద్రబాబు ప్రారంభించారు. స్వయం సహాయక బృందాలు ఏర్పాటు చేసిన స్టాళ్లను పరిశీలించిన సీఎం... మహిళలు తయారు చేసిన పలు ఉత్పత్తుల వివరాలు అడిగి తెలుసుకున్నారు. అరటి చెట్ల వ్యర్థాలతో తయారు చేసిన టోపీని సీఎం చంద్రబాబు ధరించారు. గుర్రపుడెక్క, అరటి, కొబ్బరి వ్యర్థాలతో పీచు తయారీ ద్వారా ఆదాయం లభిస్తుందని సీఎం చంద్రబాబు అన్నారు. దీనిపై దృష్టి పెట్టాలని మహిళలకు సూచించారు. మహిళలు తయారు చేసిన ఉత్పత్తులకు నాణ్యత, బ్రాండింగ్ తీసుకురావాలన్నారు. అనంతరం ఈ-వ్యాపారి పోర్టల్ డెలివరీని ముఖ్యమంత్రి ప్రారంభించారు. అనంతరం పోలీసు శాఖ రూపొందించిన 'శక్తి యాప్'ను సీఎం ప్రారంభించారు. మహిళల చేనేత రథాన్ని ప్రారంభించడంతో పాటు మహిళా ర్యాపిడో డ్రైవర్లను అభినందించారు. మహిళల భద్రత కోసం, మహిళా రైడర్లని ప్రోత్సహిస్తూ, ప్రధాన నగరాల్లో 1,000 మంది మహిళా రైడర్లకు 760 ఈ-బైక్లు, 240 ఈ-ఆటోలు అందించే కార్యక్రమాన్ని సీఎం ప్రారంభించారు. మహిళా రైడర్ల ప్రోత్సాహించేందుకు ర్యాపిడోతో రాష్ట్ర ప్రభుత్వం ఒప్పందం చేసుకుంది.

చేనేత రథం

చేనేత మహిళలకు చేనేత రథం అందించి, చేనేత ఉత్పత్తులకు మార్కెటింగ్ కల్పించేలా, ముందుగా జిల్లాకు ఒక మొబైల్ వ్యాన్ ఇవ్వాలని ప్రభుత్వం నిర్ణయం తీసుకుంది. ఒక్క వ్యాన్ ఖరీదు రూ.60లక్షలుగా తెలుస్తోంది. దాని ద్వారా చేనేత ఉత్పత్తుల విక్రయించేందుకు మరింత సులభతరం కానుంది. అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా మహిళలు, పిల్లల భద్రతే లక్ష్యంగా సీఎం చంద్రబాబు "శక్తి టీమ్స్" ను ప్రారంభించారు.బహిరంగ ప్రదేశాల్లో మహిళలు, పిల్లలపై వేధింపులు అరికట్టడం, నేరాలను నిరోధించడం, తక్షణ సాయం అందించి వారికి రక్షణ కల్పించడమే "శక్తి టీమ్స్" లక్ష్యమని సీఎం తెలిపారు. మహిళల రక్షణకు 13 సేవలతో "శక్తి యాప్"ను రూపొందించారు. శక్తి యాప్ ద్వారా ఫిర్యాదు చేసిన 5-7 నిమిషాల్లో పోలీసులు వచ్చేలా ఏర్పాటు చేశారు.

మహిళలకు ఉచితంగా కుట్టుమిషన్లు

అలాగే మహిళలు, పిల్లలపై నేరాలను నివారించడానికి, ఐజీ ర్యాంకు అధికారి నేతృత్వంలో "ఉమెన్ %ಡ% చైల్డ్ సేఫ్టీ వింగ్" ని ముఖ్యమంత్రి ప్రారంభించారు. ప్రభుత్వ సాయంతో మహిళలు పండించే వ్యవసాయ, వ్యవసాయేతర ఉత్పత్తులకు విలువ జోడించి విక్రయించాలని సీఎం సూచించారు. ఆన్లైన్ ఈ కామర్స్ ప్లాట్ ఫారం ద్వారా మార్కెటింగ్ చేసేలా మహిళలకు శిక్షణ ఇచ్చి ప్రోత్సహించే కార్యక్రమాల వివరాలు ముఖ్యమంత్రి అడిగితెలుసుకున్నారు. అనంతరం 1.50 లక్షల మంది మహిళలకు ఉచితంగా కుట్టుమిషన్లు పంపిణీ కార్యక్రమాన్ని ప్రారంభించారు. మహిళలకు ఉచితంగా టైలరింగ్ శిక్షణ, మిషన్లు పంపిణీ చేయనున్నారు.

అంగన్వాడీలకు గుడ్ న్యూస్

అంగన్ వాడీ టీచర్లు, హెల్పర్లకు సీఎం చంద్రబాబు గుడ్ న్యూస్ చెప్పారు. 62 ఏళ్ల సర్వీస్ పూర్తి చేసుకున్న అంగన్ వాడీ సిబ్బందికి గ్రాట్యుటీ అందిస్తామని ప్రకటించారు. అంగన్వాడీ మెయిన్, మినీ వర్కర్లకు రూ.1 లక్ష, హెల్పర్లకు రూ.40 వేల చొప్పున సర్వీస్ ముగింపు సమయంలో అందిస్తారు. మార్కాపురంలో జరిగిన కార్యక్రమంలో అంగన్వాడీలకు సీఎం చంద్రబాబు జీవోను అందించారు.

## తెలంగాణ ప్రయోజనాల కోసం అందరం
## ఏకం కావాలి: ఎంపీల సమావేశంలో భట్టి విక్రమార్క

హైదరాబాద్ : తెలంగాణ రాష్ట్ర ప్రయోజ నాల కోసం అందరం ఏకం కావాలని తెలంగాణ ఉపముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క అన్నారు. కేంద్ర ప్రభుత్వాన్ని కలిసి మన సమస్యలను వివరించాలని ఆయన అన్నారు. ఉన్నత భావాలతో ఎంపీలతో సమావేశాన్ని ఏర్పాటు చేసినట్లు చెప్పారు. కేంద్రం నుండి రావాల్సిన నిధుల కోసం పోరాడాల్సి ఉందని ఆయన అన్నారు. హైదరాబాద్‌లోని ప్రజాభవన్‌లో ఉపముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క అధ్యక్షతన తెలంగాణ ఎంపీల సమావేశం జరుగుతోంది. ఈ సమావేశానికి మజ్లిస్ పార్టీ అధినేత, హైదరాబాద్ ఎంపీ అసదుద్దీన్ ఒవైసీ కూడా హాజరయ్యారు. బీజేపీ, బీఆర్ఎస్ ఎంపీలు గైర్హాజరయ్యారు. కేంద్రం వద్ద పెండింగులో ఉన్న బిల్లులపై ఈ సమావేశంలో చర్చించారు. కేంద్రమంత్రి కిషన్ రెడ్డిని, కేంద్ర సహాయమంత్రి బండి సంజయ్‌ని భట్టి విక్రమార్క ప్రత్యేకంగా ఆహ్వానించారు. ఆయా నియోజకవర్గాల్లో ఇప్పటికే ఖరారైన కార్యక్రమాలు ఉండటంతో తాము రాలేమని కిషన్ రెడ్డి లేఖ ద్వారా సమాచారం ఇచ్చారు. మల్లు భట్టి విక్రమార్క ఎంపీలందరికీ నిన్ననే ఆహ్వానం పంపించారు.

## గుజరాత్ కాంగ్రెస్‌లో కొందరు బీజేపీ కోసం
## పని చేస్తున్నారు: రాహుల్ గాంధీ సంచలన వ్యాఖ్యలు

న్యూఢిల్లీ : లోక్ సభలో ప్రతిపక్ష నేత, ఏఐసీసీ అగ్రనేత రాహుల్ గాంధీ తన గుజరాత్ పర్యటనలో ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు. సొంత పార్టీ నాయకులపై ఆయన ఆగ్రహం వ్యక్తం చేశారు. గుజరాత్‌లో కొంతమంది కాంగ్రెస్ పార్టీలో ఉంటూనే బీజేపీతో కలిసి పనిచేస్తున్నారని సంచలన ఆరోపణలు చేశారు. బీజేపీతో కలిసి పనిచేసే వారిని పార్టీ నుండి బహిష్కరిస్తామని హెచ్చరించారు. రాష్ట్రంలో మన బాధ్యతలను నెరవేర్చనంత వరకు అధికారం ఇవ్వాలని గుజరాత్ ప్రజలను అడగకూడదని వ్యాఖ్యానించారు. గుజరాత్‌లో కాంగ్రెస్ పార్టీ రాణించాలంటే... కాంగ్రెస్ పార్టీలో ఉంటూ బీజేపీకి మద్దతిస్తున్న వారిని తొలగించాల్సిన అవసరం ఉందని అభిప్రాయపడ్డారు. గుజరాత్ ప్రజలు బీజేపీ 'బీ' టీంను కోరుకోవడం లేదని, సరైన ప్రత్యర్థి కావాలని కోరుకుంటున్నారని అన్నారు.

## పదేళ్లలో మహిళల భద్రతకు
## ప్రాధాన్యతనిచ్చాం: నరేంద్ర మోదీ

మొదటి పేజి తరువాయి



గుజరాత్‌లోని నవసారిలో ఏర్పాటు చేసిన బహిరంగ సభలో ఆయన మాట్లాడుతూ, మహిళల నేతృత్వంలో దేశం అభివృద్ధి పథంలో పయనిస్తోందని అన్నారు. అమ్మాయిలు ఆలస్యంగా ఇంటికి వస్తే తల్లిదండ్రులు ప్రశ్నిస్తుంటారని, కానీ అబ్బాయిల విషయంలోనూ అలాగే ప్రశ్నించాలని వ్యాఖ్యానించారు. మహిళల భద్రతకు ప్రాధాన్యతను ఇచ్చి, నిబంధనలు, చట్టాలను మార్చామని నరేంద్ర మోదీ అన్నారు. గ్రామీణ ప్రాంత మహిళలకు మరింత సాధికారత కల్పించాల్సిన అవసరం ఉందని అన్నారు. దేశ ఆత్మ గ్రామీణ ప్రాంతాల్లో ఉందని గాంధీ చెప్పారని, మహిళలు మన గ్రామీణ ప్రాంతాలకు ఆత్మగా భావిస్తున్నానని అన్నారు.ముస్లిం మహిళల జీవితాలను నిలబెట్టేందుకు ట్రిపుల్ తలాక్‌కు వ్యతిరేకంగా చట్టం తీసుకువచ్చామని గుర్తు చేశారు. మహిళల సారథ్యంలో ఎన్నో సంస్థలు విజయవంతంగా నడుస్తున్నాయని ఆయన అన్నారు. కోట్లాది మంది తల్లులు, సోదరీమణుల ఆశీర్వాదం కలిగిన తాను ప్రపంచంలోనే అత్యంత ధనికుడినని వ్యాఖ్యానించారు.

## కరీంనగర్ నుంచి ప్రతిరోజు తిరుపతికి
## రైలు నడపండి: అశ్వినీ వైష్ణవ్‌కు పొన్నం ప్రభాకర్ లేఖ

హైదరాబాద్ : తిరుమలకు వెళ్లే భక్తుల రద్దీని దృష్టిలో పెట్టుకొని కరీంనగర్ నుంచి ప్రతిరోజు తిరుపతికి రైలు నడపాలని కేంద్ర రైల్వే శాఖ మంత్రి అశ్వినీ వైష్ణవ్‌కు తెలంగాణ మంత్రి పొన్నం ప్రభాకర్ విజ్ఞప్తి చేశారు. ఈ మేరకు ఆయన కేంద్ర మంత్రికి లేఖ రాశారు. కలియుగ ప్రత్యక్ష దైవం తిరుమల శ్రీ వెంకటేశ్వర స్వామి వారిని దర్శించుకోవడానికి ఉత్తర తెలంగాణ నుంచి పెద్ద సంఖ్యలో భక్తులు వెళతారని పొన్నం ప్రభాకర్ అన్నారు. ప్రస్తుతం కరీంనగర్ నుంచి తిరుపతికి వారానికి రెండుసార్లు, గురువారం, ఆదివారం మాత్రమే రైలు వెళుతోందని ఆయన అన్నారు. ఆ ఎక్స్ ప్రెస్ రైలు తిరుపతి నుంచి కరీంనగర్‌కు బుధ, శనివారాల్లో బయలుదేరుతుందని అన్నారు. యూపీఏ హయాంలో తాను ఎంపీగా ఉన్నప్పుడు ఉత్తర తెలంగాణ ప్రజలు తిరుపతికి వెళ్లడానికి వీలుగా ఈ రైలును అందుబాటులోకి తీసుకువచ్చినట్లు చెప్పారు. ఉత్తర తెలంగాణ ప్రాంతాల నుంచి శ్రీవారి దర్శనానికి వెళ్లే భక్తుల సంఖ్య పెరుగుతోందని, ఈ నేపథ్యంలో ఈ రైలు ప్రతిరోజు నడిచేలా చర్యలు తీసుకోవాలని కోరుతున్నట్లు చెప్పారు. గత పదేళ్లుగా ఈ రైలు కోసం విజ్ఞప్తి చేస్తున్నట్లు ఆ లేఖలో గుర్తు చేశారు. ప్రయాణికులకు అందుబాటులో ఉండేలా రైలును నడిపేందుకు చర్యలు తీసుకోవాలని కోరారు.

## నడవలేని స్థితిలో పోసాని..
## విజయవాడ కోర్టులో స్టేట్‌మెంట్

అమరావతి :: నడవలేని స్థితిలో ఉన్నానని వైసీపీ నేత, నటుడు పోసాని కృష్ణమురళి ఆవేదన వ్యక్తం చేశారు. ఆరోగ్యం సహకరించడం లేదని విజయవాడ సీఎంఎం కోర్టుకు ఆయన తెలిపారు. చంద్రబాబు , పవన్ కల్యాణ్ , లోకేశ్ పై అనుచిత వ్యాఖ్యలు చేసిన కేసులో ఆయనకు ధర్మాసనం 12 రోజుల రిమాండ్ విధించింది. ఈ సందర్భంగా కోర్టులో పోసాని తరపున వాదనలు వినిపించారు. తనకు రెండు సార్లు గుండె చికత్సలు జరిగాయని, తనకు ఆరోగ్యం సహకరించడం లేదని తెలిపారు. కేసుల పేరుతో అన్ని స్టేషన్లు తిప్పుతున్నారని, ఏ కేసులో తీసుకెళ్తున్నారో కూడా సమాచారం ఇవ్వడంలేదని తెలిపారు. నడవలేని స్థితిలో తాను ఉన్నానని కోర్టుకు పోసాని తెలిపారు. దీంతో పోసాని స్టేట్‌మెంట్‌ను రికార్డ్ చేసింది. కాగా వైసీపీ అధికారంలో ఉన్న సమయంలో టీడీపీ అధినేత చంద్రబాబు, జనసేన చీఫ్ పవన్ కల్యాణ్, టీడీపీ జాతీయ ప్రధాన కార్యదర్శి లోకేశ్‌పై పోసాని కృష్ణమురళి అనుచిత వ్యాఖ్యలు చేసిన విషయం తెలిసిందే. ఈ మేరకు రాష్ట్రంలో ఆయనపై 30 ఫిర్యాదు అందాయి. 17 చోట్ల కేసులు నమోదు చేశారు. ఈ కేసుల్లో ఆయనను అరెస్ట్ చేశారు. రిమాండ్లకు తరలించారు. దీంతో ఆయన తనకు బెయిల్ ఇవ్వాలని కోరుతున్నారు. మరోవైపు ఆయనను కస్టడీకి ఇవ్వాలని కోరుతున్నారు. ఇప్పటికే నరసరావుపేటలో నమోదైన కేసులో ఆయనను పోలీస్ కస్టడీకి కూడా కోర్టు అనుమతించింది. తాజాగా విజయవాడలో నమోదు అయిన కేసులో ఆయనను కోర్టులో ప్రవేశపెట్టడంతో 12 రోజుల పాటు రిమాండ్ విధించింది.

## 'యువత పోరు'
## పోస్టర్ ఆవిష్కరించిన వైవీ సుబ్బారెడ్డి

మొదటి పేజి తరువాయి

ఈ క్రమంలో ప్రభుత్వంపై పోరాడేందుకు 'యువత పోరు' పేరిట కార్యాచరణ రూపొందించారు. 'యువత పోరు' పోస్టర్ ను వైసీపీ సీనియర్ నేత వైవీ సుబ్బారెడ్డి నేడు ఆవిష్కరించారు. తాడేపల్లిలోని వైసీపీ ప్రధాన కార్యాలయంలో ఈ కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా వైవీ సుబ్బారెడ్డి మాట్లాడుతూ... మార్చి 12న అన్ని జిల్లా కలెక్టరేట్ల ఎదుట 'యువత పోరు'లో భాగంగా ధర్నాలు చేపడతామని వెల్లడించారు. ఫీజు రీయింబర్స్ మెంట్ చేయాలని, నిరుద్యోగ భృతి చెల్లించాలని డిమాండ్ చేస్తామని తెలిపారు. మెడికల్ కాలేజీల ప్రైవేటీకరణకు వ్యతిరేకంగా పోరాటం చేస్తామని చెప్పారు. జగన్ 17 వైద్య కళాశాలలు తీసుకువచ్చారని, అప్పట్లోనే 5 కాలేజీలు ప్రారంభించారని వైవీ సుబ్బారెడ్డి వివరించారు. చంద్రబాబు ప్రభుత్వం వచ్చాక మెడికల్ కాలేజీలను ప్రైవేటు పరం చేయాలని ప్రయత్నిస్తున్నారని ఆరోపించారు. కూటమి ప్రభుత్వ మోసాలను బయటపెడుతూ 'యువత పోరు'ను విజయవంతం చేద్దాం అని పిలుపునిచ్చారు. ఈ పోస్టర్ ఆవిష్కరణ కార్యక్రమంలో వైసీపీ ఎమ్మెల్సీ వరుదు కల్యాణి కూడా పాల్గొన్నారు.

## ఆరో అభ్యర్థి: కాంగ్రెస్ ని దెబ్బ కొట్టే స్కెచ్ తో కేసీఅర్ ?

మొదటి పేజి తరువాయి



కేవలం 11 మంది ఎమ్మెల్యేలు మాత్రమే ఉన్న వైసీపీ కనీసం పోటీ ఆలోచనకు కూడా సాహసించలేని పరిస్థితి ఉంది. దాంతో ఏపీలో ఈ నెల 10న నామినేషన్ల దాఖలుకు చివరి రోజున కూటమి నుంచే అభ్యర్థులు ఉంటారు. నామినేషన్ల పరిశీలన అనంతరం ఏకగ్రీవంగా ప్రకటిస్తారు. దాంతో ఏపీ రాజకీయంలో మజా ఏమీ ఉండదు.కానీ తెలంగాణాలో సీన్ అలా కాదు, అక్కడ బీఆర్ఎస్ బలంగా ఉంది. ఆ పార్టీకి కనీసంగా ఒక్క సీటు అయినా దక్కుతుంది. అయితే నిజానికి 2023 ఎన్నికల్లో బీఆర్ఎస్ కి 39 మంది ఎమ్మెల్యేలు గెలిచి వచ్చారు. కానీ సికింద్రాబాద్ కంటోన్మెంట్ ఎమ్మెల్యే మరణించడంతో ఉప ఎన్నిక వచ్చి అక్కడ సీటు పోయింది. మిగిలిన 38 మందిలో పది మంది కాంగ్రెస్ వైపుగా వెళ్ళారు. దాంతో 28 మంది మాత్రమే బీఆర్ఎస్ కి మిగిలారు. ఇక మొత్తం 119 మంది ఎమ్మెల్యేల కోటా నుంచి 5గురు ఎమ్మెల్సీలు తీసుకుంటే కచ్చితంగా ఒక్కో ఎమ్మెల్సీ గెలవడానికి 24 మంది ఎమ్మెల్యేల మద్దతు అవసరం. అంటే బీఆర్ స్ కి 28 మంది ఉంటే ఒక్కరే తప్ప ఇద్దరు అన్నది సాధ్యపడదు. కానీ కేసీఆర్ ఈ విషయంలో మాస్టర్ స్కెచ్ ని గీస్తున్నారు అని అంటున్నారు. ఆయన తాజాగా తన ఫాం హౌస్ లో పార్టీ సీనియర్లతో ఇదే విషయం మీద సీరియస్ గా మీటింగ్ పెట్టారని అని అంటున్నారు. ఈ మీటింగ్ కి కేటీఆర్ హరీష్ రావు, కవిత, తలసాని శ్రీనివాస్ యాదవ్, పువ్వాడ అజయ్ సహా కీలక నేతలు అంతా హాజరయ్యారు. ఈ సందర్భంగా బీఆర్ఎస్ నుంచి రెండో అభ్యర్థిని పోటీకి పెట్టాలన్న తన ఆలోచనను కేసీఆర్ పార్టీ సీనియర్లతో పంచుకున్నారని అంటున్నారు. ఈ విధంగా చేయడానికి చాలా లెక్కలు ఉన్నాయని అంటున్నారు.

బీఆర్ఎస్ నుంచి పది మంది ఎమ్మెల్యేలు కాంగ్రెస్ లోకి వెళ్ళినా వారు టెక్నికల్ గా బీఆర్ఎస్ ఎమ్మెల్యేలే. అందువల్ల బీఆర్ ఎస్ తన ఇద్దరు అభ్యర్థులను పోటీకి పెట్టి విప్ జారీ చేస్తుందని అంటున్నారు. విప్ జారీతో ఆ పది మంది ఎమ్మెల్యేలు కచ్చితంగా బీఆర్ఎస్ అభ్యర్థికి ఓటు చేయాల్సి ఉంటుంది. లేకపోతే దాన్ని సాకుగా చూపించి వారి సభ్యత్వం మీద అనర్హత వేటు వేయించేందుకు బీఆర్ఎస్ కి ఎంతో అవకాశం ఉంటుంది అని అంటున్నారు. ఇంకో వైపు చూస్తే పది మంది బీఆర్ఎస్ ఎమ్మెల్యేల మద్దతు ఆ కాంగ్రెస్ కి దక్కకుండా చేయడం కూడా వ్యూహంగా ఉంది అని అంటున్నారు. పది మంది ఎమ్మెల్యేలు తగ్గితే అపుడు కాంగ్రెస్ నిలబెట్టే నాలుగో ఎమ్మెల్సీ అభ్యర్థికి ఓట్లు తగ్గుతాయి. దాంతో కాంగ్రెస్ పార్టీ ఇబ్బందులో పడుతుంది. ఈ విధంగా అయిదు ఎమ్మెల్సీ ఖాళీలు ఉంటే ఆరవ అభ్యర్థిని నిలబెట్టడం ద్వారా పొలిటికల్ గా యమ టెన్షన్ క్రియేట్ చేయడంతో పాటు వీలైతే ఆ సీటుని గెలుచుకుని సత్తా చాటాలని బీఆర్ఎస్ చూస్తోంది అని అంటున్నారు. అదే విధంగా బీఆర్ డిన ఎస్ ని వీవీ వారి మీద అనర్హత వేటు వేసేందుకు పూర్తి ఆధారాలు తీసుకునేందుకు ఈ ఎన్నికలు ఒక విధంగా ఉపయోగపడతాయని అంటున్నారు. ఈ నెల 20న తెలంగాణాలో ఎమ్మెల్సీ ఎన్నికలు జరుగుతాయి. అదే రోజున ఫలితాలు ప్రకటిస్తారు. ఇక బీఆర్ఎస్ నుంచి రెండో అభ్యర్థిగా మాజీ ఐపీఎస్ అధికారి ఆర్ ఎస్ ప్రవీణ్ కుమార్ నిలబెడతారు అని అంటున్నారు. బడుగు వర్గాలకు చెందిన వారిని నిలబెట్టడం కూడా మరో వ్యూహంగా ఉందని అంటున్నారు. చూడబోతే తెలంగాణాలో ఎమ్మెల్సీ ఎన్నికలు కాక పుట్టించేలా ఉన్నాయని అంటున్నారు.

## అంతర్జాతీయ మహిళా దినోత్సవం ఎస్పి తుషార్ దూడి ఆదేశాల మేరకు మహిళా దినోత్సవ వేడుకలు



బాపట్ల జిల్లా: (శుభోదయం న్యూస్) : ఎస్పీ తుషార్ దూడి ఐపీఎస్ ఆదేశాల మేరకు కొత్త బస్టాండ్ సెంటర్లో జెండా ఊపి ర్యాలీ నిర్వహించిన, జి , రామాంజనేయులు, సబ్ డివిజనల్ పోలీస్ ఆఫీసర్ , అధికారులు తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు,

## కౌలు రైతుల చట్టం తేవాలని మార్చి 17న కలెక్టరేట్ల వద్ద ఆందోళన

### ఆంధ్రప్రదేశ్ కౌలు రైతు సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పి జమలయ్య



శుభోదయం న్యూస్: సమగ్రమైన కౌలు రైతులు చట్టం తేవాలని కోరుతూ మార్చి 17 తేదీన కలెక్టరేట్ల వద్ద జరిగే ఆందోళన కార్యక్రమాలను జయప్రదం చేయాలని ఆంధ్రప్రదేశ్ కౌలు రైతు సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పి జమలయ్య పిలుపునిచ్చారు. ఏలూరు జిల్లా చింతలపూడి మండలం సమ్మటివారిగూడెం గ్రామంలో కౌలు రైతుల సంఘం సమావేశం సంకు సత్యనారాయణ అధ్యక్షతన జరిగింది . ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా పాల్గొన్న పి జమలయ్య మాట్లాడుతూ ఎన్నికల సందర్భంగా టిడిపి బిజెపి జనసేన కూటమి కౌలు రైతుల రక్షణ కోసం క్షేమం కోసం నూతన కౌలు రైతు చట్టం తెస్తామని హామీ ఇచ్చారని ఇప్పటికి 9 నెలలు పూర్తయి పదో నెల కావస్తున్న ఇంతవరకు నూతన కవులు చట్టం తెస్తామని చెబుతున్నారు తప్ప ఆచరణలోకి తీసుకు రాలేక పోయారని దీనివలన కౌలు రైతులకు వడ్డీ లేని రుణాలు ప్రభుత్వ పథకాలు బ్యాంకు వడ్డీ రాయితీ పొందలేకపోతున్నారని కనీసం రైతు పండించిన పంటను కొనుగోలు కేంద్రాల్లో అమ్ముకునే పరిస్థితి లేదని కాబట్టి కౌలు రైతుల నూతన చట్టం తీసుకురావాల్సిన ప్రాధాన్యత ఉందని ప్రభుత్వం ప్రస్తుతం జరుగుతున్న బడ్జెట్ సమావేశాల్లో కౌలు రైతులకు నూతన చట్టం కౌలు రైతుల సంక్షేమానికి బడ్జెట్లో నిధులు బడ్జెట్ సమావేశాలు ముగిసే లోపు తేవాలని రాష్ట్ర ప్రభుత్వా

## బహుజన సమాజ్ పార్టీ కార్యకర్తల సదస్సు కరపత్రికల ఆవిష్కరణ



(శుభోదయం న్యూస్) మార్చి 8 బాపట్ల పట్టణం : 10-3-25 సోమవారము విజయవాడలోని వెన్ యు గ్రాండ్ రెస్టారెంట్ ఎన్టీఆర్ నగర్ నందు ఆంధ్రప్రదేశ్ బహుజన సమాజ్ పార్టీ కమిటీ నిర్వహిస్తున్న కార్యకర్త ల సదస్సుకు నియోజవర్గ బహుజన సమాజ్ పార్టీ కార్యకర్తలు అభిమానులు సానుభూతిపరులు మరియు ఎస్సీ ఎస్టీ బీసీ మైనార్టీలు రాజ్యాధికారం కోరుకునే ప్రతి ఒక్కరూ ఈ కార్యకర్తల సమావేశంలో హాజరయ్యి జయప్రదం చేయవలసిందిగా కోరుచున్నాము కరపత్రికల ఆవిష్కరణ కార్యక్రమంలో డా౹౹ఎ గుదే రాజారావు ఇంచార్జ్ బాపట్ల నియోజకవర్గంకాగిత కోటేశ్వరరావు జిల్లా అధ్యక్షులుబహుజన సమాజ్ పార్టీ నాయకులుడాక్టర్ గడ్డం ఏలియా పాలపర్తి సంతమ్మ,వేపూరి జోసఫ్ తమలపాకుల భాస్కరరావు ఆనంద్ పద్మరాజు తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

## అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకల్లో అధికారులు నాయకులు



శుభోదయం న్యూస్, బాపట్ల జిల్లా: అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా బాపట్ల జిల్లా రేపల్లె పట్టణంలో మెడికల్ కల్చరల్ అసోసియేషన్ ఫంక్షన్ హాల్ లో ఏర్పాటు చేసిన అంతర్జాతీయ మహిళా దినోత్సవం కార్యక్రమంలో రాష్ట్ర సమాచార పౌర సంబంధాలశాఖ,గృహ నిర్మాణ జిల్లా ఇన్ ఛార్జ్ మంత్రి కొలుసు పార్థసారథి రాష్ట్ర రెవిన్యూ శాఖ మంత్రి అనగాని సత్య ప్రసాద్ , బాపట్ల జిల్లా కలెక్టర్ వెంకట మురళి తో కలిసి బాపట్ల నియోజకవర్గ ఎమ్మెల్యే వేగేశన నరేంద్ర వర్మ రాజు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఎస్పీ తుషార్



దూడి ,ఎమ్మెల్సీ ఆలపాటి రాజేంద్రప్రసాద్ ,బావుడా చైర్మన్ సలగల రాజశేఖర్ బాబు ,ఆంధ్రప్రదేశ్ లెదర్ ఇండస్ట్రీస్ డెవలప్మెంట్ కార్పొరేషన్ చైర్మన్ పిల్లి మాణిక్యారావు మహిళలు,తదితరులు పాల్గొన్నారు.

## ఉపన్యాస పోటీల్లో ఫాతిమా విద్యా నికేతన్ పాఠశాల విద్యార్థిని వైశాలి ప్రతిభ



రెంటచింతల, మండల రిపోర్టర్ – శ్రీనివాసరావు (శుభోదయం న్యూస్) : అంతర్జాతీయ మహిళా దినోత్సవం పురస్కరించుకుని జిల్లా పోలీసు శాఖ ఆధ్వర్యంలో మహిళా సాధికారత వారోత్సవాలు నిర్వహిస్తోంది. మహిళల హక్కులు, సమానత్వం, భద్రత, రక్షణ కోసం పోలీసులు తీసుకుంటున్న చర్యలను తెలియజేయడం, అలాగే మహిళల శక్తిని, మానసిక స్థైర్యాన్ని, స్వీయ రక్షణ సామర్థ్యాన్ని పెంపొందించే లక్ష్యంగా స్థానిక పోలీస్ స్టేషన్ పరిధిలోని ఫాతిమా విద్యానికేతన్ పాఠశాలలో గత గురువారం మహిళా సాధికారత వారోత్సవాలు నిర్వహించి విద్యార్థినులకు ఉపన్యాస పోటీలు నిర్వహించారు. సోషల్ మీడియా ప్రభావం నుంచి మహిళలకురక్షణ, పనిచేసే ప్రదేశాలలో వేధింపుల నుండి ఎలా కాపాడుకోవాలి? మహిళలను రక్షించుటలో పురుషుల పాత్ర, స్వీయ ఆత్మరక్షణ తదితర అంశాలపై నిర్వహించిన ఉపన్యాస



పోటీల్లో విద్యార్థినులు ఉత్సాహంగా పాల్గొని తమ అభిప్రాయాలను ప్రదర్శించారు. పోటీల్లో విజేతలకు మహిళా దినోత్సవం రోజైన శనివారం జిల్లా ఎస్పీ కార్యాలయంలో బహుమతి ప్రదానం జరిగింది. జిల్లా కలెక్టర్ అరుణ్ బాబు, ఎస్పీ శ్రీనివాసరావు తదితర ప్రముఖుల సమక్షంలో జరిగిన బహుమతి ప్రదాన కార్యక్రమంలో ఉపన్యాస పోటీల్లో అనర్గళంగా మాట్లాడి ప్రతిభా పాటవాలు ప్రదర్శించి ప్రథమ విజేతగా నిలిచిన ఫాతిమా విద్యానికేతన్ 9వ తరగతి విద్యార్థిని ఎన్ అమృత వైశాలి (పరాశక్తి ఫ్యాక్టరీ సత్రశాల) సత్తెనపల్లి ఆర్డీవో జి రమణాకాంత్ రెడ్డి నుంచి మెడల్, సర్టిఫికెట్ అందుకొని అందరి మన్ననలు పొందినది. ప్రథమ విజేతగా నిలిచి చదివిన పాఠశాలకు గుర్తింపు, వన్నెతెచ్చిన విద్యార్థిని అమృత వైశాలిని పాఠశాల డైరెక్టర్ ఫాతిమా మర్రెడ్డి, ప్రధానోపాధ్యాయురాలు వై స్టెఫీస్టార్, ఉపాధ్యాయ బృందం అభినందించింది.

## మహిళలు త్యాగమూర్తులు



శుభోదయం న్యూస్, బాపట్ల జిల్లా: మహిళల త్యాగాలు నిరుపమానమైనవి. అవయవ దానం కోసం మహిళా దినోత్సవం రోజు మహిళలు ముందుకు రావడం శ్లాఘనీయం అని జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ ఎస్. విజయమ్మ చెప్పారు. శనివారం రామకృష్ణాపురంలోని పిఎస్ కె నర్సింగ్ కళాశాలలో జరిగిన మహిళా దినోత్సవ కార్యక్రమంలో ఆమె ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. అవయవదానం కోసం ముందుకు వచ్చిన మహిళలు పి ఎస్ కె విద్యాసంస్థల కార్యదర్శి పేర్లి సంపత్ కుమారి, మరుప్రోలువారిపాలెం ఉన్నత పాఠశాల హ్ చ్ మ్ అమిరిసెట్టి రమాదేవి లను ఆమె సత్కరించారు. సభకు బాపట్ల జిల్లా అవయవదాతల సంఘం అధ్యక్షులు డాక్టర్ కే సిద్ధార్థ అధ్యక్షత వహిస్తూ, అవయవ,శరీర దానం కోసం మరింతమంది మహిళ లు ముందుకు రావాలని పిలుపునిచ్చారు.. కార్యక్రమంలో ఫోరం ఫర్ బెటర్ బాపట్ల కార్యదర్శి డాక్టర్ పి సి సాయిబాబు, పి ఎస్ కే విద్యాసంస్థల కరస్పాండెంట్ పేర్లి సునీల్ కుమార్, ఉపాధ్యాయ నాయకులు గురజాల శ్రీనివాసరావు, తదితరులు పాల్గొన్నారు.

## మెడికల్ కళాశాల విషయంలో

### మాజీ డిప్యూటీ స్పీకర్ బాపట్ల వైసిపి ఇన్చార్జ్ కోన రఘుపతి ఆవేదన



(శుభోదయం న్యూస్) మార్చి 8 బాపట్ల పట్టణం : మెడికల్ కళాశాల అనేటువంటిది రెండు శాఖల మధ్య జరిగిన ఒప్పందం రెవిన్యూ వారు స్థలాన్ని ప్రభుత్వానికి అప్పగించి ప్రభుత్వమే మెడికల్ కళాశాల నిర్మించేలాగా చర్యలు చేపట్టారు ప్రభుత్వం నిర్మిస్తేనే ప్రజలకు మేలు జరుగుతుంది ప్రభుత్వ ప్రైవేటు భాగస్వామితో మెడికల్ కళాశాల నిర్మాణం జరిగితే అది ఒక ప్రైవేటు కళాశాల గానే అయిపోతుంది గాని ప్రజల భాగస్వామ్యం ఉండదు ప్రజలకు మేలు జరగదు. అంత పెద్ద ఆలోచనతో అప్పటి ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి గారు ప్రభుత్వమే పూర్తి చేయాలి అనే ఉద్దేశంతో ఆయన 17 మెడికల్ కళాశాలను ప్రారంభించారు కానీ ప్రభుత్వమే నిర్మిస్తే మెడికల్ కళాశాల వల్ల ప్రజలకు మేలు జరుగుతుంది. ఆరోగ్యపరంగా ప్రజలకు అన్ని విధాలుగా ఎంతో మేలు జరుగుతుంది పేద మధ్యతరగతి వారు సైతం మెడికల్ విద్యను అభ్యసించవచ్చు అనే గొప్ప ఆలోచనతో మెడికల్ కళాశాలలను ప్రారంభించారు నాటి ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి బాపట్లకు వచ్చిన మెడికల్ కళాశాల కూడా మరో ప్రాంతానికి వెళ్లాల్సింది కానీ కోన రఘుపతి త్వరగా స్థలాన్ని ఏర్పాటు చేయటం వలన జగన్మోహన్ రెడ్డిని ఒప్పించి బాపట్లలోని జమ్ములపాలెం ప్రాంతం వైపు ఏర్పాటు చేయటానికి ఆయన ఎంతో కృషి చేశారు దాని వలన జమ్ములపాలెం ప్రాంతానికి మేలు జరగటంతో పాటు గుంటూరు బాపట్ల రోడ్లో నుంచి కూడా ఒక 80 అడుగుల రోడ్డును మెడికల్ కళాశాలకు అనుసంధానం చేయాలని ఒక గొప్ప ఆలోచన చేశారు ఇప్పుడు కోన రఘుపతి ఆవేదనంతా ప్రభుత్వ ప్రైవేటు భాగస్వామ్యంతో మెడికల్ కళాశాల నిర్మాణాలు జరిగితే పేద ప్రజలకు చాలా అన్యాయం జరుగుతుంది ప్రైవేటు వ్యక్తుల చేతిలోకి ఈ కళాశాలల యాజమాన్యాలు వెళ్ళిపోతాయి అలా జరగకుండా ఉండాలి అంటే దీనిపైన ప్రజల్లో విస్తృతంగా చర్చ జరగాలి ప్రజల్లో నుంచి వ్యతిరేకత రావాలి మెడికల్ కళాశాల ప్రైవేటు భాగస్వామ్యంతో నిర్మాణం జరిగితే నష్టం కోన రఘుపతికి కాదు బాపట్ల ప్రాంతానికి పేద ప్రజలకు ఈ విషయాన్ని అర్థం చేసుకుని పార్టీలకు అతీతంగా దీనిని ఒక ఉద్యమంగా మలచి మెడికల్ కళాశాలను కచ్చితంగా ప్రభుత్వమే నిర్మించాలి అనే నినాదాన్ని ప్రజల్లోకి తీసుకొని వెళదాం.

## ఘనంగా జరిగిన అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకలు...



తుగ్గలి, మండల రిపోర్టర్ మాధవ్ (శుభోదయం న్యూస్ ): మండలంలోని పలు గ్రామాలలో శనివారము అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకలు ఘనంగా జరిగాయి. రాంపల్లి, జొన్నగిరి గ్రామాలలో అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకలు జరిగాయి. జొన్నగిరి గ్రామంలో ఆర్డిటి స్వచ్ఛంద సేవా సంస్థ ఆధ్వర్యంలో జరిగాయి. ఈ సందర్భంగా ఆర్డిటి ఎకాలజీ డైరెక్టర్ రమేష్ మాట్లాడుతూ సమాజంలో మహిళలను ప్రతి ఒక్కరు గౌరవించాలని అన్నారు. మహిళా ఒక ఇంటికి దీపంలో సమాజానికి వెలుగును అందిస్తుందని




అన్నారు. రాంపల్లి గ్రామంలో జరిగిన మహిళా దినోత్సవ వేడుకలలో టిడిపి మండల కన్వీనర్ తిరుపాల్ నాయుడు మాట్లాడుతూ మహిళల అభివృద్ధి కోసం రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఎంతో కృషి చేస్తున్నారని అన్నారు. ఈ కార్యక్రమంలో రాంపల్లి సర్పంచ్ మనేంద్ర, విద్యాశాఖ సిఆర్పి నగేష్ తదితరులు పాల్గొన్నారు.

## నేడే కదిరప్ప స్వామి కళ్యాణోత్సవం వేడుకలు...



తుగ్గలి, మండల రిపోర్టర్ మాధవ్ (శుభోదయం న్యూస్ ): మండలం పరిధిలోని, కడమ కుంట్ల గ్రామం తాండ, రోల్లపాడు సమీపంలో నే కదిరప్ప కొండ ఆలయం లో ఆదివారం శ్రీ కదిరప్ప స్వామి కళ్యాణ మహోత్సవ వేడుకలు జరుగుతున్నట్లు ఆలయ అర్చకులు జె. వెంకటేశ్వర్లు, జె. నగేష్ లు తెలిపారు. ఈ కళ్యాణ మహోత్సవ వేడుకలు ఆదివారం ఉదయం 9.25 గంటల నుండి 9.45 గంటల మధ్య జరుగుతున్నట్లు తెలిపారు. ఇప్పటికే కళ్యాణోత్సవం కు సంబంధించిన అన్ని ఏర్పాట్లను పూర్తి చేసినట్లు వారు తెలిపారు. కళ్యాణోత్సవం కు వచ్చే భక్తులకు అన్ని సౌకర్యాలను ఏర్పాటు చేసినట్లు తెలిపారు. భోజనం వసతులు కూడా ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. కడమకుట్ల గ్రామానికి చెందిన ఊటకంటి మాధవ కృష్ణమ్మ, స్వర్గీయ ఊటకంటి అనిమిరెడ్డి దంపతుల కుమారుడు ఊటకంటి అమర్నాథ్ రెడ్డి ఉత్సవ విగ్రహాల ను చేయించారు. ఆలయమునకు వచ్చే భక్తులకు కలచట్ల, ఊటకల్లు, కడమకుంట్ల గ్రామాల నుండి రోడ్డు సౌకర్యాన్ని కూడా ఏర్పాటు చేయడం జరిగిందన్నారు.

## మహిళల అభివృద్ధికి తగిన సౌకర్యాలు కల్పించేందుకు తన వంతు సహాయాన్ని అందిస్తా - ఎమ్మెల్యే డాక్టర్ ముక్కు ఉగ్రనరసింహారెడ్డి



కనిగిరి, రిపోర్టర్ జి. ప్రసాద్ రావు (శుభోదయం న్యూస్) : కనిగిరి లోని అమరావతి గ్రౌండ్లో మహిళా దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించబడ్డాయి.ఎమ్మెల్యే డాక్టర్ ముక్కు ఉగ్రనరసింహారెడ్డి



ప్రత్యేకంగా హాజరయ్యారు.మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకుని కేక్ కట్ చేసి, సీనియర్ తెలుగు మహిళలను సన్మానించారు.మహిళా సాధికారత, స్వావలంబన దిశగా ప్రభుత్వ కార్యక్రమాలపై ఎమ్మెల్యే గారు ప్రాముఖ్యతను తెలియజేశారు. మహిళల భవిష్యత్తు అభివృద్ధికి తగిన సౌకర్యాలు కల్పించేందుకు తన వంతు సహాయాన్ని అందిస్తానని ఆయన హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో తెలుగు మహిళలు, టైలరింగ్ శిక్షణ పొందుతున్న మహిళలు పాల్గొన్నారు.

## వికలాంగుల హక్కుల వేదిక కార్యాలయంలో ఘనంగా మహిళా దినోత్సవం



కనిగిరి రిపోర్టర్ జి. ప్రసాదరావు (శుభోదయం న్యూస్): ప్రపంచ మహిళా దినోత్సవం సందర్భంగా వికలాంగుల హక్కుల వేదిక కార్యాలయంలో శనివారం ఘనంగా నిర్వహించారు, వికలాంగుల హక్కుల వేదిక మహిళ అధ్యక్షురాలు శ్రీరామ లక్ష్మి అధ్యక్షత వహించగా వికలాంగుల హక్కుల వేదిక రాష్ట్ర అధ్యక్షులు ధూళిపాళ్ల మల్లికార్జునరావు, డాక్టర్ రమేష్ డాక్టర్ హైమా , జిల్లా పరిషత్ బాలికొనంత పాఠశాల ఆర్ట్స్ ఉపాధ్యాయురాలు సూరసాని మనీషా, బ్రాహ్మణ సంఘం రాష్ట్ర సెక్రెటరీ సంగరాజు సాయి మనోజ్, దళిత హక్కుల వేదిక జిల్లా అధ్యక్షులు గోనా దానయ్య , వికలాంగుల హక్కుల వేదిక నాయకులు వేముల మైనర్



బాబు, పాలడుగు నాగేశ్వరరావు , పాల్గొన్నారు, మహిళా దినోత్సవ సందర్భ వికలాంగుల మహిళలకు చీరలు పంపిణీ చేశారు , ఈ సందర్భంగా వికలాంగుల హక్కుల వేదిక రాష్ట్ర అధ్యక్షులు ధూళిపాళ్ల మల్లికార్జునరావు మాట్లాడుతూ మహిళలు తమ హక్కుల కోసం ఉద్యమించాలని ఆయన కోరారు, మహిళలు అన్ని రంగాల్లో రాణించాలని ఆయన కోరారు, మహిళా దినోత్సవ సందర్భంగా ఆయన మహిళలకు శుభాకాంక్షలు తెలిపారు, మహిళలు ప్రభుత్వ సంక్షేమ కార్యక్రమాలు వినియోగించుకొని ఆర్థికంగా అభివృద్ధి చెందాలని డాక్టర్ హైమ అన్నారు, విద్యా వ్యాపార రంగాలలో మహిళలు రాణించాలని ఆమె కోరారు, మహిళలు అన్ని రంగాల్లో ముందుకు సాగుతున్నారని భవిష్యత్తులో మరింత రాణించాలని డాక్టర్ రమేష్ కోరారు, ఈ కార్యక్రమంలో వికలాంగుల మహిళ నాయకులు గంటా సుజాత, దేవమ్మ శారద, బాలమ్మ పుల్లమ్మ, తదితరులు పాల్గొన్నారు, ముందుగా డాక్టర్ హైమ, ఉపాధ్యాయురాలు సూరసాని మనీషా శ్రీరామలక్ష్మి కేకును కట్ చేసి మహిళలకు శుభాకాంక్షలు తెలిపారు.

## మార్కెట్ కమిటీ కార్యాలయంలో ఘనంగా అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకలు



ఎల్లారెడ్డి, శుభోదయం న్యూస్ : ఎల్లారెడ్డి పట్టణ కేంద్రంలోని వ్యవసాయ మార్కెట్ కమిటీ కార్యాలయంలో ఘనంగా అంతర్జాతీయ మహిళా దినోత్సవం వేడుకలు నిర్వహించడం జరిగింది...ఈ సందర్భంగా మాజీ మున్సిపల్ చైర్మన్ కుడుముల సత్యనారాయణ మార్కెట్ కమిటీ చైర్మన్ రజితవెంకట్రాం రెడ్డి గారిని శాలువాతో సన్మానించి శుభాకాంక్షలు తెలియజేశారు.మహిళలు అన్ని రంగాల్లో ముందుండడం ఎంతో గర్వించదగ్గ విషయమని ఈ సందర్భంగా మార్కెట్ కమిటీ చైర్మన్ ని అభినందించారు.ఈ కార్యక్రమంలో మాజీ జడ్పీటీసీ సామెల్, తిమ్మారెడ్డి మాజీ సర్పంచ్ శ్రీనివాస్ రెడ్డి, మార్కెట్ కమిటీ డైరెక్టర్లు నాగం శంకరయ్య, గంగారెడ్డి, మాజీ ఎంపీటీసీ షేకావత్ అలీ, ఎల్లారెడ్డి నియోజకవర్గ యూత్ వర్కింగ్ ప్రెసిడెంట్ అజార్ ఖాద్రి, ఎల్లారెడ్డి మండల మైనార్టీ అధ్యక్షులు సయ్యద్ గఫర్, అడవి లింగాల శ్రీనివాస్ రెడ్డి, ఈశ్వర్ గౌడ్, పోసానిపల్లి లింగం మరియు వెంకటాపూర్ గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు నిజ్జన మహేందర్ తదితరులు ఉన్నారు.

## ఆలయ ఫౌండేషన్ ఆధ్వర్యంలో 11 వ డివిజన్ సంజయ్ నగర్ లో ఘనంగా అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకలు

ముఖ్యఅతిథిగా ఆలయ ఫౌండేషన్ నాయకులు తీట్ల రమేష్ బాబు, లంక సురేష్



గోదావరిఖని టౌన్ రిపోర్టర్- సురేష్, (శుభోదయం న్యూస్)ఆలయ ఫౌండేషన్ ఆధ్వర్యంలో మహిళా దినోత్సవ సంబరాలు.. 11డివిజన్ సంజయ్ నగర్ లో మహిళలు కేక్ కట్ చేసారు... అనంతరం,మున్సిపల్ స్లీపర్స్, లత, మనమ్మ, బుదమ్మా, శంకరమ్మ లకు శాలు వాళ్లతో సన్మానం



చేయడం జరిగింది, ఈ కార్యక్రమం లో ఆలయ ఫౌండేషన్ నాయకులు, తీట్ల రమేష్ బాబు, లంక సురేష్ ముఖ్య అతిధి గా హాజరై వారిని సన్మానీంచడం జరిగింది అనంతరం, మాట్లాడుతూ,మున్సిపల్ వర్కర్స్ ప్రతి రోజు చెత్త ని సేకరించి, రోడ్లు అన్ని శు భ్రపారుస్తున్నారు, చాల గొప్ప పని చేస్తున్ని ఏరియా ని ఎంతో శుభ్రంగా ఉంచుతున్న మున్సిపల్ స్లీపర్ ని సన్మానిచడం చాలా సంతోషంగా ఉందని తెలిపారు, ఇంకా ఈ కార్యక్రమంలో, సంజయ్ నగర్, మహిళలు,గడ్డం లక్ష్మి, చంద్రగిరి లత, గడ్డం బుచ్చమ్మ,లంక లచ్చమ్మ, దూడపాక అమృతమ్మ, మల్లక్క, గంగరపు కవిత, గడ్డం దీప్తి, సోమిడి మానస, బస్తీ పెద్దలు, లంక రాయమల్లు, సమ్మయ్య, అంకుష్, ఆలయ సభ్యులు, లంక నరేష్, గడ్డం రమేష్, సుకుమార్, వెంకటేష్, మనోహర్, బొడ్డు రవి, అధిక సంఖ్యలో యూత్ మహిళలు పిల్లలు పాల్గొన్నారు.

## చాలెంజింగ్ ఉమెన్ అండ్ అవార్డ్స్ ప్రోగ్రాం లలిత శ్రీ ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఘనంగా అంతర్జాతీయ మహిళ దినోత్సవ వేడుకలు



రామగుండం మండలం రిపోర్టర్ - తిరుపతి, (శుభోదయం న్యూస్) గోదావరిఖని పట్టణంలో అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా లలిత శ్రీ ఫౌండేషన్ వారి ఆధ్వర్యంలో చాలెంజింగ్ వుమెన్ అండ్ అవార్డ్స్ ప్రోగ్రామ్ గోదావరిఖని లోని అమృతరాజ్ ఫంక్షన్ హాల్ లో అంగరంగ వైభవంగా జరిగింది. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ బిసి



మహిళా నాయకురాలు పోరండ్ల శారద ను మహిళా దినోత్సవ సందర్భంగా సన్మానించడం జరిగింది. ఈ కార్యక్రమంలో మాట్లాడుతూ సమాజ నిర్మాణంలో మహిళల పాత్ర అపారమైనది. కుటుంబం నుంచి దేశ నిర్మాణం వరకు ప్రతి రంగంలో సత్తా చాటుతున్న మహిళల శక్తికి హృదయపూర్వక వందనం. మహిళల రక్షణ, సాధికారత, పురోగతికి కట్టుబడి, సమానత్వంలో కూడిన సమాజాన్ని నిర్మించేందుకు మనమంతా కలిసి పోరాడాలని పిలుపునిచ్చారు. మహిళలు అన్ని రంగాలలో భారతదేశంలో వివిధ రంగాలలో అగ్రస్థానంలో నిలిచారు. ఈ కార్యక్రమంలో అధిక సంఖ్యలో మహిళలు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

## రాజీమార్గమే రాజమార్గం లోక ఆదాలత్ తో సమస్యల పరిష్కారం ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జ్ ఎస్ శిరీష



శుభోదయం న్యూస్, రామన్నపేట యాదాద్రి జిల్లా: రాజీమార్గమే రాజ మార్గము లోక్ ఆదాలత్ లతో సమస్యలు పరిష్కారం చేసుకోవాలని ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జి ఎస్. శిరీష అన్నారు రామన్నపేట ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జి కోర్టు ఆవరణలో నిర్వహించిన లోక్ అదాలత్ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా పాల్గొని మాట్లాడుతూ నేరాలు రోజు రోజుకు పెరుగుతున్నాయని క్షణికావేశంలో,భూమి పంచాయతీలు,డబ్బుల పంచాయతీలు కోర్టుకు విపరీతంగా వస్తున్నాయని, వస్తున్నటువంటి సమస్యలు క్షణికావేశములో చేసినటువంటి నేరాలను లోక్ అదాలత్ ద్వారా పరిష్కరించుకోవాలని కోర్టు చుట్టు తిరగడం ద్వారా ఒక్కరే గెలుస్తారు,రాజీ చేసుకుంటే ఇద్దరు గెలుస్తారు. అని అన్నారు. రాబోయే కాలంలో లోకదాలత్ నీ వినియోగించుకోవాలని సమస్యలు పరిష్కరించుకోవాలని వారు అన్నారు.ఈ సందర్భంగా 165 కేసులు పరిష్కారం అయ్యాయని వారు తెలిపారు.ఈ కార్యక్రమంలో భార్ అసోసియేషన్ ప్రెసిడెంట్ ఎండి మజీద్,సిఐ వెంకటేశ్వర్లు,సీనియర్ అడ్వకేట్స్ జినకల ప్రభాకర్, మామిడి వెంకట్ రెడ్డి,డి. సత్తయ్య ,శ్రవణ్ కుమార్, రమేష్,ఎస్బిఐ మరియు ఇతరబ్యాంకు ఉద్యోగస్తులు తదితరులు పాల్గొన్నారు.

## సిఐటియు ఆధ్వర్యంలో గ్రామపంచాయతీ మహిళా కార్మికులకు సన్మానం




శుభోదయం న్యూస్, రామన్నపేట యాదాద్రి జిల్లా: అంతర్జాతీయ శ్రామిక మహిళా దినోత్సవ సందర్భంగా సిఐటియు రామన్నపేట మండల కమిటీ ఆధ్వర్యంలో గ్రామపంచాయతీ మహిళా కార్మికులు సన్మానం చేయడం జరిగింది. సిఐటియు జిల్లా ఉపాధ్యక్షుడు గౌరిగి స్వాములు మాట్లాడుతూ శ్రామిక మహిళా శక్తి గొప్పదని శ్రమలో మహిళల పాత్ర కీలకమని అన్నారు. కేవలం మహిళా దినోత్సవం రోజే కాకుండా ప్రతిరోజు మహిళా దినోత్సవం అని తెలిపారు.ఈ కార్యక్రమంలో వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ఉపాధ్యక్షుడు జల్లెల పెంటయ్య,సిఐటియు జిల్లా కమిటీ సభ్యుడు బొడ్డుపల్లి వెంకటేశం,గ్రామపంచాయతీ వర్కర్స్ యూనియన్ మండల కార్యదర్శి నకిరేకంటి రాము,హమాలీ కార్మిక సంఘం జిల్లా ఉపాధ్యక్షుడు బూడిద బిక్షం, గ్రామపంచాయతీ శామిక మహిళా కార్మికులు కాడ యాదమ్మ,గాదె మంగమ్మ, నకిరేకంటి వసంత,జోగు లక్ష్మి,నకిరేకంటి ప్రమీల,కొమ్ము లక్ష్మమ్మ,కొమ్ము కవిత,పద్దుల ధనమ్మ,గాదె భారతమ్మ తదితరులు పాల్గొన్నారు.

## ఇంద్రపాలనగరంను పర్యాటక కేంద్రంగా అభివృద్ధి చేయాలి సిపిఎం జిల్లా కార్యదర్శి జహంగీర్



శుభోదయం న్యూస్, రామన్నపేట యాదాద్రి జిల్లా: ఇంద్రపాలనగరంలో శిథిలావస్థకు చేరి ప్రమాదకరంగా మారిన ఆసీఫ్ నహర్ కాల్వ బ్రిడ్జి తూములను మరమ్మతు చేసి,నూతన వంతెన నిర్మించాలని సిపిఎం జిల్లా కార్యదర్శి ఎండి జహంగీర్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. సిపిఎం పోరుబాట కార్యక్రమంలో భాగంగా ఇంద్రపాలనగరంలో సిపిఎం గ్రామ శాఖ ఆధ్వర్యంలో గ్రామసమస్యలపై పరిశీలన కార్యక్రమాలు చేపట్టారు.ఈ సందర్భంగా చెరువు సమీపంలో ఉన్న నిజాం కాలం నాటి వంతెనను పరిశీలించి ఈ సందర్భంగా మాట్లాడుతూ గత 120 ఏళ్ళ క్రితం నిర్మించిన పాతకాలం నాటి వంతెనకు నిర్మించిన తూములు శిథిలావస్థకు చేరి రైతాంగం, మత్స్యకారులు తీవ్ర ఇబ్బంది పడుతున్నారన్నారు.వేలాది ఎకరాలకు సాగు నీరు



అందించే కాల్వ పట్ల ప్రభుత్వ యంత్రాంగం నిర్లక్ష్యం తగదన్నారు.చరిత్రలో ఇంద్రపాలనగరానికి ప్రత్యేకత ఉన్నది. విష్ణు కుండీలు రాజదానిగా చేసుకొని పరిపాలించారు. కావున పర్యాటక కేంద్రంగా అభివృద్ధి చేయాలన్నారు. అనంతరం స్థానిక పాలకేంద్రం వద్ద పాడి రైతులతో మాట్లాడి మదర్ డైరీ ఆస్తులను కాపాడాలని పెండింగ్ పాల బిల్లులను విడుదల చేయాలని 11న జరిగే కలెక్టరేట్ ముందు ధర్నాకు రైతులు అధిక సంఖ్యలో రావాలని విజ్ఞప్తి చేశారు.ఈ కార్యక్రమంలో సిపిఎం జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు జల్లెల పెంటయ్య, మండల కార్యదర్శి బొడ్డుపల్లి వెంకటేశం, మండల కమిటీ సభ్యులు మీర్ ఖాజా అలీ,శాఖ కార్యదర్శి గన్నెబోయిన శ్రీనివాస్,సీనియర్ నాయకులు కొంగరి నర్సింహ,కంటేశ్వర్ రమేష్ రాధారపు మల్లేశం,వెలకుర్తి జానాచారి,బోనగిరి శ్రీనివాస్,కొమ్మగోని అశోక్,నాగు నర్సింహ,మత్యకారులు పబ్బు మల్లేష్, రామారావు తదితరులు పాల్గొన్నారు.

## ఉద్యమకారుల ఫోరం

### ఆధ్వర్యంలో జరిగే ప్రతిజ్ఞ దివాస్ ను జయప్రదం చేయండి



**వలిగొండ మండల రిపోర్టర్ (శుభోదయం న్యూస్) :నేడు హైదరాబాద్ ట్యాంక్ బండ్ డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ విగ్రహం వద్ద ఉద్యమకారుల ఫోరం రాష్ట్ర అధ్యక్షుడు చీమ శ్రీనివాస్ ఆధ్వర్యంలో జరిగే ప్రతిజ్ఞ దివాస్ కార్యక్రమాన్ని తెలంగాణ ఉద్యమకారులంతా హాజరై జయప్రదం చేయాలని ఉమ్మడి నల్గొండ జిల్లా అధ్యక్షుడు శీలం స్వామి యాదాద్రి భువనగిరి జిల్లా ప్రధాన కార్యదర్శి బత్తిని రవీందర్ గౌడ్, మండల అధ్యక్షుడు మారగోని శ్రీనివాస్ గౌడ్, పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ 2011 మార్చి 10 న మలిదశ తెలంగాణ ఉద్యమంలో కీలక ఘట్టమైన మిలియన్ మార్చ్ ను విజయవంతం చేసి తెలంగాణ సాధన ఉద్యమాన్ని అనేక మెట్ల లెక్కించిన గొప్ప ఉద్యమమని వారు అన్నారు. గత ఏడు సంవత్సరాల డాక్టర్ చీమ శ్రీనివాస్ పోరాట కృషి ఫలితంగా తెలంగాణ కాంగ్రెస్ పార్టీ తమ ఎన్నికల ప్రణాళికలో ఉద్యమకారులను గుర్తించి ప్రతి ఉద్యమకారునికి 250 గజాల ఇంటి స్థలం, మరియు 25 వేల రూపాయల పెన్షన్ ఇస్తామని ప్రకటించారన్నారు. కావున ఉద్యమకారులకు ఇచ్చిన హామీ రేవంత్ రెడ్డి అమలు చేయాలని ఈ సందర్భంగా వారు కోరారు.**

## ఇండ్లు కాలిపోయిన బాధితులకు అండగా ఎంఎల్ఏ పోచారం



బీర్కూర్, మండలం రిపోర్టర్ (శుభోదయం న్యూస్):వారం రోజుల క్రితం విద్యుత్ ఘాతంతో కామారెడ్డి జిల్లా బీర్కూర్ దళితవాడలో మూడు పెంకుటిల్లు దగ్ధమై సర్వస్వం కోల్పోయి రోడ్డును పడ్డ బాధితులను ఆదుకోవడానికి మానవతా దృక్పథంతో మాజీ మంత్రి మాజీ శాసనసభ పతి ప్రస్తుత ఎంఎల్ఏ పోచరం శ్రీనివాస్ రెడ్డి మరియు రాష్ట్ర ఆగ్రో చైర్మన్ కాసుల బాలరాజు మాజీ డీసీసీబీ చైర్మన్ పోచరం భాస్కర్ రెడ్డి ఈ రోజు అగ్ని బాధిత కుటుంబాలకు తన వంతుగా ఆర్థిక సాయం అందించారు. ఒక్కొక్కరికి 10 వేల రూపాయలు ఆర్థిక సహాయం మొత్తం 30 వేల రూపాయలు ఆర్థిక సహాయం అందించారు. ముగ్గురి కుటుంబ లకు ఇందిరమ్మ ఇళ్ల నిర్మించి ఇస్తాను అని భరోసా కల్పించారు.. విచారం వ్యక్తం చేశారు. బాధితులకు ఎల్లప్పుడూ తాను అండగా ఉంటామని వారికి మనోధైర్యం కల్పించారు. ఈ కార్యక్రమంలో ఎస్సీ కులస్తులు మరియు బీర్కూర్ గ్రామ పెద్దలు బీర్కూర్ మార్కెట్ కమిటీ చైర్మన్ శామల వైస్ చైర్మన్ యామ రాములు, మియపురం శశికాంత్, మాజీ ఎంపీటీసీ సందీప్, విజయ్ ప్రకాశ్, అవారి గంగారాం, సంబు రాజు, అరిఫ్, లయాక్, మన్నాన్, లాడగం గంగాధర్, సానేపు గంగారాం, కొరిమే రఘు, బాస్వంత్, యూవకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## మహిళా దినోత్సవం స్ఫూర్తితో మహిళ హక్కులకై ఉద్యమించాలి బట్టుపల్లి అనురాధ ఐద్వా జిల్లా ప్రధాన కార్యదర్శి పిలుపు




వలిగొండ మండల రిపోర్టర్ (శుభోదయం న్యూస్): అంతర్జాతీయ మహిళా దినోత్సవం వేడుక కాదని మహిళ హక్కుల కోసం జరిగిన ఓ పోరాట స్ఫూర్తి అని ఆ స్ఫూర్తితో మహిళల హక్కులకై ఉద్యమించాలనిఅఖిలభారత ప్రజాతంత్ర మహిళా సంఘం (ఐద్వా) జిల్లా ప్రధాన కార్యదర్శి బట్టుపల్లి అనురాధ పిలుపునిచ్చారు.శనివారం వలిగొండ మండల కేంద్రంలోని పాత ఎమ్మార్వో కార్యాలయం ఆవరణలో గల కళాకారుల భవనంలో అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా మహిళలపై జరుగుతున్న హింస-చట్టాల అమలుపై" జరిగిన సెమినార్ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా హాజరైన వారు మాట్లాడుతూ ఆకాశంలో సగం అవనిలో సగం సమాజంలో సగం అన్నట్లు నేడు మహిళలున్నా 78 సంవత్సరాల స్వతంత్ర భారతంలో నేటికి రెండో పౌరులుగానే పరిగణించబడుతున్నారని మహిళల హక్కులకై మరింత ఉద్యమించాల్సిన అవసరం ఉందని వారు అన్నారు. నానాటికి లైంగిక వేధింపులు,యాసిడ్ దాడులు, పెరుగుతున్నాయన్నారు స్త్రీ లేనిదే జననం లేదు,స్త్రీ లేనిదే గమనం లేదు, స్త్రీ లేనిదే సృష్టిలో జీవం లేదు, స్త్రీ లేనిది అసలు సృష్టి లేదు అంటూ నిరంతరం చెబుతున్న ఆచరణలో మాత్రం అడుగడుగునా స్త్రీలపై అవమానం వివక్షత నేటికీకొనసాగుతూనేఉన్నాయన్నారు భారత్లో ఎన్ సి ఆర్ బి అనే సంస్థ నివేదిక ప్రకారం బాలికలు మహిళలపై హింసకు సంబంధించిన కేసులు 4,28000 నమోదు అయ్యాయని అందులో 7.9% లైంగిక దాడి కేసులో ఉన్నాయని 21.8% భౌతిక దాడులు, 31.8% గృహింస కేసులు నమోదైనట్లు నివేదికలు తెలిపాయని గుర్తు చేశారు దేశవ్యాప్తంగా పోల్చుకున్నప్పుడు బిజెపి పాలిత రాష్ట్రాలుగా ఉన్న ఉత్తరప్రదేశ్ గుజరాత్ మధ్యప్రదేశ్ లాంటి రాష్ట్రాల్లో మహిళలపై మరిన్ని దాడులు తీవ్రతరమవుతున్నాయని గుర్తు చేశారు మహిళలపై జరుగుతున్న దాడుల్ని అరికట్టడంలో కేంద్ర ప్రభుత్వం పూర్తిగా వైఫల్యం చెందిందని విమర్శించారు తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ ఎన్నికలకు ముందు మహిళలకు ఇచ్చిన హామీల్లో నెలకు 2500 రూపాయల హామీ అమలుకు నోచుకోవడం లేదని గ్యాస్ సబ్సిడీ సక్రమంగా జరగడం లేదని ఉచిత బస్సు పథకాన్ని పెట్టిన లగ్జరీ బస్సులను నడుపుతూ మహిళల దగ్గర డబ్బులు వసూలు చేస్తున్నారన్నారు ప్రభుత్వం మహిళలకు ఇచ్చిన అన్ని హామీలను వెంటనే అమలు చేయాలని డిమాండ్ చేశారు.ఈ సెమినార్ కార్యక్రమానికి కర్నాటి మాత్స్యరాణి, శీలం ఇందిరా లు అధ్యక్షత వహించగా కార్యక్రమంలో మండల నాయకులు కల్లూరి లక్ష్మమ్మ, గర్దాసు నర్మద, మెట్టు లక్ష్మమ్మ, దుబ్బలత, ములుపోజు కవిత, మాడుగుల కృష్ణవేణి, అపర్ణ,సిర్పంగి స్వప్న, గొలనుకొండ వరమ్మ,శామీనా బేగం,ద్యానబోయిన రేణుక,వేముల పద్మ, వరలక్ష్మి,బాసాని పద్మ, నర్సమ్మ, యాదమ్మ తదితరులు పాల్గొన్నారు.

## క్రీడలు మానసిక ఉల్లాసానికి ప్రతిభ పాటవాలకు నిలయం: ఎంపీ రవిచంద్ర




శుభోదయం న్యూస్: బాలబాలికలు చదువుతో పాటుగా క్రీడల పట్ల కూడా ఇష్టం పెంచుకోవాలని, క్రీడారంగంలో కూడా అవకాశాలు మెండుగా ఉన్నాయని,మంచి భవిష్యత్తు ఉందని రాజ్యసభ సభ్యులు వద్దిరాజు రవిచంద్ర చెప్పారు.ఆటలు ఆడడం, వ్యాయామం చేయడం,కరాటే శిక్షణ పొందడం వల్ల ఫిట్ నెస్ పెరుగుతుందని, మానసిక ఉల్లాసంతో పాటు ఆరోగ్యం పెంపొందుతుందన్నారు.సాయిరామ్,శ్రీనిధి గ్రూప్ ఆఫ్ స్కూల్స్ యాజమాన్యం నిర్వహించిన స్పోర్ట్స్ కార్నీవాల్ -2025 కు ఎంపీ రవిచంద్ర ముఖ్య అతిథిగా హాజరయ్యారు.హైదరాబాద్ యూసఫ్ గూడ కోట్ల విజయభాస్కరరెడ్డి ఇండోర్ స్టేడియంలో శనివారం ఏర్పాటు చేసిన ఈ కార్యక్రమంలో ఎంపీ రవిచంద్ర మాట్లాడుతూ,విద్యార్థులలో స్నేహభావం,క్రీడల పట్ల ఆసక్తి పెంపొందించేందుకు ఇంత మంచి కార్నీవాల్ ఏర్పాటు చేసిన యాజమాన్యం అభినందనీయమన్నారు.తన స్వగ్రామం మహబూబాబాద్ జిల్లా ఇనుగుర్తి వాలీబాల్ ఆటకు పెట్టింది పేరని, గ్రామానికి చెందిన వెంకట నారాయణ జాతీయ జట్టు కెప్టెన్ గా విశేష ప్రతిభ చూపారన్నారు.మన తెలంగాణకు చెందిన సాధుల మేఘన రైఫిల్ షూటింగ్,సిరాజుద్దీన్ క్రికెట్,నిఖత్ జరీన్ బాక్సింగ్, భద్రాచలం అమ్మాయి త్రిష,వరంగల్ నివాసి దీప్తి తమ ప్రతిభా పాటవాలతో అందరి మన్ననలు చూరగొంటున్నారని ఎంపీ వద్దిరాజు వివరించారు.వీరితో పాటు




ప్రజ్ఞానంద,గుఖేష్,సానియా మీర్జా,గోపీచంద్, జ్వాల తదితర ప్రముఖ క్రీడాకారులను ఆదర్శంగా తీసుకుని ఉన్నతంగా ఎదగాలని బాలబాలికలకు ఎంపీ రవిచంద్ర ఉద్బోధ చేశారు.జీవితంలో ఉన్నతంగా స్థిరపడినా కూడా తల్లిదండ్రులు, విద్యాబుద్ధులు నేర్పిన ఉపాధ్యాయులను గౌరవించాలని,మూలాలను మర్చిపోకుండా ముందుకు సాగాలని ఎంపీ వద్దిరాజు విద్యార్థులకు హితవు పలికారు.కార్నీవాల్ కు హాజరయ్యేందుకు స్టేడియంకు చేరుకున్న ఎంపీ రవిచంద్రకు విద్యార్థినీ విద్యార్థులు కవాతు చేస్తూ,పాఠశాల యాజమాన్యం, ఉపాధ్యాయులు ఘన స్వాగతం పలికారు.తమ ఆటపాటలతో అందరిని అలరించారు,క్రీడలలో ప్రతిభ చూపిన వారికి ఎంపీ రవిచంద్ర బహుమతులు, సర్టిఫికెట్లు ప్రదానం చేశారు.ఈ సందర్భంగా ఎంపీ వద్దిరాజు,ఆయన సన్నిహితులు రౌతు కనకయ్య,దిండిగాల రాజేందర్, వేములపల్లి వెంకటేశ్వరరావు,మంగళారపు లక్ష్మణ్ లను శ్రీరామ్,శ్రీనిధి గ్రూప్ ఆఫ్ స్కూల్స్ ఛైర్మన్ వెంకటేశ్వరరావు, ప్రెసిడెంట్ రాజేశ్వరి, డైరెక్టర్ సాయినాథ్ నాయుడు తదితరులు శాలువాలతో సత్కరించి జ్ఞాపికలు అందజేశారు.విద్యార్థినీ విద్యార్థుల చప్పట్లు, కేరింతలు, హర్షధ్వానాల మధ్య కార్నీవాల్ ఘనంగా జరిగింది.

## ఘనంగా పూర్వవిద్యార్థుల ఆత్మీయుల సమ్మేళనము



శుభోదయం న్యూస్, రామన్నపేట యాదాద్రి జిల్లా: నీర్నెముల గ్రామం లోని ప్రాథమిక ఉన్నత పాఠశాల లో చదువుకున్న 1999 నుండి 2006 సంవత్సర కాలంలో 1నుండి ఏడవ తరగతి వరకు చదువుకున్న విద్యార్థిని విద్యార్థులు 19 సంవత్సరాల తర్వాత కలసి ఆత్మీయ సమ్మేళనము ఎంజి గార్డెన్స్ లో నిర్వహించారు. ఈ కార్యక్రమం అనంతరం అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకలు నిర్వహించి కేక్ కటింగ్ చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు వెంకటేశ్వర్లు,వెంకన్న, ఉపాధ్యాయునీలు రాణి,శారదా,రూప,ఝాన్సీ, భాస్కరచారి, ఉపాధ్యాయులు,విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

## ఎల్లారెడ్డి పోలీస్ స్టేషన్ లో ఘనంగా అంతర్జాతీయ మహిళా దినోత్సవం



కామారెడ్డి జిల్లా ప్రతినిధి (శుభోదయం న్యూస్) :- ఎల్లారెడ్డి సర్కిల్ పరిధిలోని మూడు పోలీస్స్టేషన్ల లో గల మహిళా సిబ్బందిని శనివారం అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా వారిని సీఐ రవీందర్ నాయక్ షాల్వాల తో ఘనంగా సత్కరించడం జరిగింది. ఈ కార్యక్రమంలో భాగంగా ఎల్లారెడ్డి ఎస్సై బి మహేష్, నాగిరెడ్డిపేట్ ఎస్సై మల్లారెడ్డి, లింగంపేట్ ఎస్సై వెంకట్రావు, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

## కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో మహిళా దినోత్సవం జరుపడం జరిగింది



కామారెడ్డి జిల్లా ప్రతినిధి (శుభోదయం న్యూస్):- ఎల్లారెడ్డి మండల కేంద్రంలో అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా శనివారం మండలంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో కాంగ్రెస్ పార్టీ మండల మహిళా అధ్యక్షులురాలు వాసవి గౌడ్ మరియు పట్టణ అధ్యక్షులురాలు స్వరూప గారి ఆధ్వర్యంలో మహిళల దినోత్సవం నిర్వహించడం జరిగింది. కాంగ్రెస్ పార్టీ మండల మహిళా అధ్యక్షురాలు వాసవి గౌడ్ విలేకరులతో మాట్లాడుతూ స్థానిక ఎమ్మెల్యే మదన్ మోహన్ ఆదేశాల మేరకు ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో మండలంలోని వివిధ గ్రామాల మహిళ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షురాలకు, మరియు వివిధ మండలాల అధ్యక్షులు రాలకి సన్మాన కార్యక్రమం చేయడం జరిగింది. అలాగే అందరికి భోజనము కూడా ఏర్పాటు చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో భాగంగా ఎల్లారెడ్డి మండల అఎంసీ చైర్మన్ రజిత వెంకట్రామిరెడ్డి, మహిళా జిల్లా జనరల్ సెక్రెటరీ అరుణ, 8 మండలాల మహిళ అధ్యక్షురాల్లు, యూత్ అధ్యక్షుడు సర్దార్, సంతోష్, సత్యం, వెంకటరెడ్డి, ఎల్లారెడ్డి మండల, గ్రామలా అధ్యక్షురాల్లు పాల్గొనడం జరిగింది.

## మాస్టర్ మైండ్ స్కూల్ లో ఘనంగా అంతర్జాతీయ మహిళల దినోత్సవ వేడుకలు



కామెడీ జిల్లా ప్రతినిధి (శుభోదయం న్యూస్ ):- కామారెడ్డి జిల్లా లోని మాస్టర్ మైండ్ స్కూల్లో ఘనంగా అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మాస్టర్ మైండ్ స్కూల్ ప్రిన్సిపల్ రజిత రెడ్డి మాట్లాడుతూ అంతర్జాతీయ మహిళల దినోత్సవం సందర్భంగా పిల్లలకు పలు సూచనలు చేశారు . తల్లిదండ్రులను గురువులను సమానంగా చూడాలని, మహిళలను గౌరవించాలని, ఆమె విద్యార్థులకు సూచించారు. విద్యార్థులు కష్టపడి కాకుండా ఇష్టపడి చదవాలని ప్రిన్సిపాల్ రజిత రెడ్డి సూచించారు. అనంతరం విద్యార్థులు మహిళా దినోత్సవ సందర్భంగా విద్యార్థులు వేషధారణలో అందర్నీ



ఆకట్టుకున్నారు. మరియు కల్చరల్ ప్రోగ్రామ్ నిర్వహించారు. అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా విద్యార్థి విద్యార్థులకు బహుమతులు ప్రధానం చేశారు. పదో తరగతి విద్యార్థులు ఎగ్జామ్స్ వస్తున్నాయి కాబట్టి విద్యార్థులు చక్కగా చదివి తల్లిదండ్రులకు ఉపాధ్యాయులకు పాఠశాలకు మంచి పేరు తీసుకురావాలని మాస్టర్ మైండ్ ప్రిన్సిపాల్ రజిత రెడ్డి తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు విద్యార్థులు పాల్గొన్నారు.

## పటేల్ గూడా సృజనా లక్ష్మి నగర్ ఫేస్ 2. కాలనీలో ఉన్న సమస్యలను ప్రజలను అడిగి తెలుసుకున్న ఈర్ల రాజు ముదిరాజ్



అమీన్పూర్ : (శుభోదయం న్యూస్)అమీన్పూర్ మున్సిపల్ పటేల్ గూడా పరిధిలో సృజనా లక్ష్మి నగర్ ఫేస్ టు కాలనీలో పర్యటించిన అమీన్పూర్ బిజెపి మండల అధ్యక్షులు ఈర్ల రాజు ముదిరాజ్ సృజనలక్ష్మి ఫేస్ట్ 2.కాలనీ ప్రజల పిలుపు మేరకు ఉదయం కాలనీలో ఉన్నటువంటి సమస్యలను అడిగి తెలుసుకున్న ఈర్ల రాజు ముదిరాజ్. ఇక్కడ ముఖ్యమైన సమస్యలను అడిగి తెలుసుకున్నారు కాలనీ నాయకులు మాట్లాడుతూ పటాన్చెరువు వెళ్లడానికి ఆల్ వెన్ కాలనీ నుంచి లింక్ రోడ్డు కావాలని కోరారు. మాకు బిల్డర్స్ ఇండ్లు అమ్మేటప్పుడు పటాన్చెరువుకు లింకు రోడ్డు ఉందని చెప్పి ఇండ్లను అమ్మి మమ్మల్ని మోసం చేశారని




కాలనీవాసులు పేర్కొన్నారు. మా కాలనీకి పక్కనే ఉన్నటువంటి నాలాను కూడా ఇరువైపులా పుడుచుతూ బిల్డర్స్ సహకారంతో బై నంబర్స్ వేస్తూ కొందరు వ్యక్తులు ప్లాట్లు చేసుకుని అమ్మి వేస్తున్నారు అని కాలనీ ప్రజలు అందరూ ముక్తకంఠంతో తెలియజేశారు. ఈర్ల రాజు ముదిరాజ్ మాట్లాడుతూ ఈ యొక్క కాలనీ సమస్యలన్నీ ఎంపి రఘునందన్ రావు దృష్టికి గౌరవ ఎమ్మెల్సీ చిన్న మైల్ అంజి రెడ్డి దృష్టికి తీసుకువెళ్లి మీ సమస్యలు పరిష్కరించే విధంగా చూస్తానని అన్నారు. అంతేకాకుండా పటాన్చెరువు నుండి సృజనా లక్ష్మీ పేస్టు 2. కాలనీకి లింకు రోడ్డు అయ్యే విధంగా ఎంపి గారితో మాట్లాడి చేయించే బాధ్యతను మీ అందరి తరపున నేను తీసుకుంటానని అన్నారు. ఈ కార్యక్రమంలో బిజెపి నాయకులు నిమ్మల శ్రీధర్ రెడ్డి, ముత్యాల వెంకటేష్,హరివిల్లు కాలనీ సొసైటీ అధ్యక్షులు కోల రాజు,ఈర్ల భాస్కర్ ముదిరాజ్, సృజన లక్ష్మీ కాలనీ సొసైటీ మాజీ అధ్యక్షులు సంతోష్,వైస్ ప్రెసిడెంట్ నరసింహారావు, ప్రధాన కార్యదర్శి సుశీల్,ఎగ్జిట్ నెంబర్ రహీం,కాలనీ నాయకులు ప్రజలు పాల్గొన్నారు.

## ప్రహ్లాద సమేత స్వయంభూగా వేలశి యున్న క్షేత్రము శ్రీమత్ ఖాద్రీ లక్ష్మీనరసింహ స్వామి వారి దేవస్థానము. మరియు భారతదేశంలోని మూడవ రథోత్సవం..











ఉమ్మడి,అంతపురం జిల్లా బ్యూరో "నరేంద్ర" (శుభోదయం న్యూస్):- శ్రీవారి బ్రహ్మోత్సవములు-2025ఆలయములో బ్రహ్మోత్సవములు ఏర్పాట్లు.నవ నరసింహుని క్షేత్రములలో కెల్ల భక్త ప్రహ్లాద సమేతముగా స్వయంభూగా వేలశియున్న క్షేత్రము శ్రీమత్ ఖాద్రీ లక్ష్మీనరసింహ స్వామి వారి ఆలయము, చారిత్రాత్మకంగా వాసికెక్కిన ప్రశిద్దిమైన వైష్ణవ క్షేత్రం. శ్రీమత్ ఖాద్రీ లక్ష్మీనరసింహస్వామి వారి బ్రహ్మోత్సవములు 09.03.2025 నుండి 23.03.2025 వరకు 15 రోజుల పాటు అత్యంత వైభోపేతముగ జరుగును. కదిరి నియోజకవర్గం ప్రజలు, ఉమ్మడి అనంతపురం జిల్లా ప్రజలు, కర్ణాటక, తమిళనాడు, మన ఆంధ్ర ప్రదేశ్ లోని ప్రజలు విచ్చేయవచ్చు, చాలామంది ప్రజలు కూడా వేల మంది ప్రజలు రావడం జరుగుతుంది. భారతదేశంలోనే మూడో రథోత్సవం ఖాద్రి లక్ష్మీనరసింహస్వామి రథోత్సవం ప్రజలు ఎంతో సంతోషకరంగా చేసుకోవడం జరుగుతుంది..

## కదిరి లక్ష్మీనరసింహస్వామి కల్యాణోత్సవానికి రానున్న ఐటీ శాఖ మంత్రివర్యులు నారా లోకేష్.



ఉమ్మడి,అనంతపురం జిల్లా బ్యూరో" నరేంద్ర" (శుభోదయం న్యూస్) :-కదిరి పట్టణంలో వెలసిన లక్ష్మీనరసింహస్వామి కళ్యాణం మహోత్సవానికి కదిరి ఎమ్మెల్యే కందికుంట వెంకటప్రసాద్ ఆహ్వానం మేరకు ప్రత్యేక హెలికాప్టర్లో సోమవారం రాత్రి కదిరికి చేరుకొని స్వామివారికి పట్టు వస్త్రాలు సమర్పిస్తారన్నారు. అనంతరం కదిరిలో బస చేసి మరుసటి రోజు బయలుదేరి వెళ్తారని పేర్కొన్నారు.

## పోలీసుల ఆధ్వర్యంలో బాలికలు ర్యాలీ...

డుంబ్రిగుడ : అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకొని ఎస్సై పాపి నాయుడు ఆధ్వర్యంలో శనివారంమండల కేంద్రం గిరిజన సంక్షేమ బాలికల ఆశ్రమ ఉన్నత పాఠశాల నుంచి అరకు పాడేరుప్రధాన రహదారి అయిన మూడు రోడ్ల కూడలి వరకు పలు నినాదాలతో అవగాహన ర్యాలీ చేపట్టి మానవహారం నిర్వహించారు. ఈ సందర్భంగా మహిళల కోసం, బాలికల కోసం కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు అమలు చేసిన పలు చట్టాలపై వివరించి అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో పోలీస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## మహిళా మూర్తులను సత్కారించిన మానవతస్వచ్ఛంథ.

గన్నవరం):సమాజములోప్రజలకు సేవలుచేసిన మహిళలను గౌరవించటం బాధ్యతగాభావిస్త్రచమనిమానవత స్వచ్ఛంథ సేవాసంస్థ అద్యక్షులు ముడిపల్లి. బాలకృష్ణమూర్తిచెప్పారు.మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకొనిమానవత స్వచ్ఛంథ సేవా సంస్థ గన్నవరం శాఖ ఆధ్వర్యంలో వివిధ రంగాల్లో సేవలందిస్తున్న మహిళా మూర్తులకు ప్రశంసాసత్కరాలు చేసింది. సత్కారాలు పొందినవారిలో ఎంపీడీఓ స్వర్ణలత, సర్పంచ్ నిడమర్తి సౌజన్య, రెడ్ క్రాస్ అధ్యక్షురాలు చిన్ని మాధవి, సంఘ సేవకురాలు ముక్కామల రజిత బదరీ విశాలాక్షి, లెప్రసీ సొసైటీ స్టేట్ కో ఆర్డినేటర్ మామిడి రాధిక, ప్రభుత్వాసుపత్రి డైరెక్టర్ సులోచన, సూపరింటెండెంట్ డాక్టర్ సారమ్మ, వైద్యులు రాణి, బాలికల ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు డి. ఝాన్సీరాణి, వీకే ఆర్ కళాశాల విశ్రాంత ప్రిన్సిపాల్ స్వర్ణకుమారి ఉన్నారు. ఈ కార్యక్రమంలోకార్యదర్శి కర్రా వరప్రసాద్, సంయుక్త కార్యదర్శి వీ సం ప్రసాదరావు, సభ్యులు వి. వి. కృష్ణ మోహన్, వడ్లమూడి వెంకటేశ్వరరావు, గన్నె వెంకట్రావు, మున్వర్ అహ్మద్ తదితరులు పాల్గొన్నారు

## వైభవంగా ప్రారంభించబడిన శ్రీ వైష్ణవి జూనియర్ కళాశాల

రామచంద్రపురం:రామచంద్రపురం పట్టణంలో రాజగోపాల్ సెంటర్ వద్ద శ్రీ వైష్ణవి జూనియర్ కళాశాల ను శనివారం అత్యంత వైభవంగా ప్రారంభించారు. ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ఇంటర్మీడియట్ బోర్డు ద్వారా గుర్తింపు పొందిన ఈ సంస్థ శనివారం ఉదయం రాష్ట్ర కార్మిక వైద్య బీమా సేవల శాఖామంత్రి వాసంశెట్టి సుభాష్ తండ్రి వాసంశెట్టి సత్యం,పట్టణ ప్రథమ పౌరురాలు గాదంశెట్టి శ్రీదేవి శ్రీధర్, పోలిశెట్టి చంద్రశేఖర్ ఇతర ప్రజా ప్రతినిధుల చేతుల మీదుగా ప్రారంభోత్సవం జరిగింది.విజయవాడ,హైదరాబాద్తరహా ఉన్నత స్థాయి విద్యా విధానంతో రాష్ట్రంలో పేరెన్నిక గన్న నగరాల నుంచి ఉత్తమ అధ్యాపకులను ఎంపిక చేసి చదువుల కేంద్రమైన రామచంద్రపురంలో ఉత్తమ విద్యను అందించాలనే ఏకైక లక్ష్యంతో ఏర్పాటు చేయడం జరిగిందని తెలిపారు. ఇక్కడ విద్యార్థులు అందరూ బెంగళూరు,హైదరాబాద్, విజయవాడ, విశాఖపట్నం వంటి సుదూర ప్రాంతాలు వెళ్తున్నారనీ వారందరికీ స్థానికంగా ఉత్తమ విద్యను అందించాలనే లక్ష్యంతోఈ సంస్థను ఏర్పాటు చేయడం జరిగిందని నిర్వాహకులు తెలిపారు. ఎంపీసీ,ఈ ఏపీ సెట్,జేఈఈ మెయిన్, జేఈఈ అడ్వాన్స్, బైపీసీ,నీట్ తదితర కోర్సులను ఆఫర్ చేస్తుంది. ప్రతి విద్యార్థి పైన వ్యక్తిగత శ్రద్ధ వారానికి రెండు వారపు పరీక్షలు,ప్రతి నెలా తల్లితండ్రులతో టీచర్ల సమావేశం. తరగతి గదికి పరిమిత సంఖ్యలో 36 మంది విద్యార్థులతో విద్యాబోధన. అత్యాధునిక ఏసి తరగతి గదులు,24 గంటలు సిసి టీవీ కెమెరా పర్యవేక్షణా భద్రతో నిర్వహించబడుతోంది. ఈ సంవత్సరం నీట్ లాంగ్ టర్మ్ కోచింగ్ లో అడ్వాన్స్ బోధన రామచంద్రపురం పట్టణంలోనే కాక రాయవరం మండపేట రామచంద్రపురం గ్రామీణ ప్రాంతాల్లో పేరుపొందిన విద్యాసంస్థల సెయింటన్ గ్లోరియాస్ వారి సారధ్యంలో శుభారంభం జరిగింది. వీరినిర్వహణా క్రమంలో డైరెక్టర్లుతాతపూడి శ్రీకాంత్, తాతపూడి చంద్రకాంత్, పంపన గోవింద్, సుంకర సుధీర్ తదితరుల పర్యవేక్షణలో అత్యుత్తమ బోధన జరుగుతుంది. ఈ కార్యక్రమంలో పెద్ద ఎత్తున తల్లితండ్రులు,విద్యార్థినీ విద్యార్థులు ప్రజా ప్రతినిధులు పాల్గొన్నారు.

## నవభారత్ హై స్కూల్ లో అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకలు.

గన్నవరం():తల్లిగా, సోదరిగా, భార్యగా, కూతురుగాజీవితంలోని ప్రతి దశలోనూ మగవాడిని నడిపించేది మహిళ మాత్రమే అని ముస్తాబాద్ నవభారత్ హై స్కూల్ కరస్పాండెంట్, జన విజ్ఞాన వేదిక జిల్లా కార్యదర్శి షేక్ ఇమామ్ తెలియజేశారు.ఎక్కడో అల్బేనియాలో పుట్టిన మదర్ తెరిసా ఇండియాకు వచ్చి కుష్టి వ్యాధిగ్రస్తులకు, అనాధలకు చేసిన సేవలు మనకు ఆదర్శప్రాయం, పాకిస్తాన్ తో బాలిక విద్యలు ప్రోత్సహించడం కోసం తన ప్రాణాలను సైతం లెక్కచేయకుండా బాలిక విద్య కోసం పోరాడిన మలాల జీవితం మనకు ఆదర్శనీయం అని అంతేకాకుండా సావిత్రిబాయి పూలే, సరోజినీ నాయుడు కల్పనా చావ్లా,గిరిజన ప్రాంతం నుండి మన దేశ అత్యున్నత పదవి రాష్ట్రపతి పదవిని స్వీకరించిన ద్రౌపదీ ముర్ము వీరందరి జీవితాలు మనకు ఆదర్శప్రాయమని అన్నారు.కార్యక్రమంలో 10వ తరగతి విద్యార్థుల తల్లులను సన్మానించారు.పఠాన్ రహిమ,పిన్ని బోయిన సుకన్యకొండపాటూరి సంధ్యారాణి,షేక్ అభిడా,వేమురత్నకుమారిషేక్ షమీమున్నిస,షేక్ షాకిర బేగంగద్దె సుబ్బలక్ష్మిలను సన్మానించారు.కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపల్ షేక్ జాకీర సుల్తానా, షేక్ హసీనా, జయశ్రీ, అశోక్ రాణి, విజయలక్ష్మి, సునీత కౌసర్, ప్రశాంతి రామభద్ర రాజు, రామరాజు తదితరులు పాల్గొన్నారు

## యాదగిరిగుట్ట లక్ష్మీనరసింహస్వామి ఆలయంలో వార్షిక బ్రహ్మోత్సవాలు వైభవంగా జరుగుతున్నాయి

యాదాద్రి భువనగిరి జిల్లా బ్యూరో మార్చ్ 8వార్షిక బ్రహ్మోత్సవాల్లో భాగంగా ఎనిమిదో రోజు ఉదయం శ్రీరామ అలంకారంలో హనుమంత వాహన సేవపై ఆలయ తిరు మాడ వీధుల్లో ఊరేగుతూ భక్తులకు దర్శనమిచ్చారు నరసింహుడునయన మనోహరంగా స్వామివారు అలంకార సేవపై ఊరేగుతూ భక్తులకు కనువిందు చేశారు స్వామి వారులోక కల్యాణం కోసం స్వామివారు వివిధ అవతారాలు ఎత్తారని అర్చకులు ఉపదేశించారు ప్రత్యేకంగా తెప్పించిన పూలతో స్వామివారిని సర్వాంగ సుందరంగా అలంకరించారువేద మంత్రలు,వేదపారాయణలు, మంగళ వాయిద్యాల నడుమ అంగరంగ వైభవంగా స్వామి వారి ఊరేగింపు సేవ పై ఊరేగారు.రాత్రి స్వామి అమ్మవార్ల కల్యాణోత్సవం నిర్వహించనున్నారు

## పండగ ఖర్చులకు రూ.5000 ఆర్థిక సాయం...! మాజీ ఎమ్మెల్యే వాసుపల్లి దాతృత్వం పై ప్రశంసలు...!

విశాఖపట్నం, దక్షిణ్ ):సేవ చేయడంలో ముందుండే మాజీ ఎమ్మెల్యే, దక్షిణ నియోజకవర్గ సమన్వయకర్త వాసుపల్లి గణేష్ కుమార్ 35 వార్డుల నేతల ఆధ్వర్యంలో ఇరువురికి పండుగ ఖర్చులకు ఐదు వేలు ఆర్థిక సాయం అందించారు. ఆసీలమెట్ట కార్యాలయంలో ఆలయ కమిటీ సభ్యులకు రూ. 5000 రూపాయలు నగదును స్వయంగా వాసుపల్లి గణేష్ కుమార్ అందజేశారు. కుల మతాలకు అతీతంగా, ప్రజాసేవే పరమావధిగా సాయం అంటే తన వద్దకు వచ్చే వారికి సొంత నిధులతో చేయూతనందిస్తున్నారు. వాసుపల్లి గణేష్ కుమార్ సేవా కార్యక్రమాలు నిర్విరామంగా కొనసాగిస్తున్నారు. అధికారంలో లేకున్నా తన ప్రజలకు అండగా నిలబడాలన్న సంకల్పంతో ముందుకు వెళ్తున్న వాసుపల్లి గణేష్ కుమార్ చేస్తున్న సేవా కార్యక్రమాలను పలువురు ప్రశంసిస్తున్నారు. ఈ కార్యక్రమంలో వై ఎస్ ఆర్ సి పి విశాఖ జిల్లా అధికార ప్రతినిధి దొడ్డి రామానంద్, జిల్లా కార్యదర్శి ఆది విష్ణు రెడ్డి, సౌత్ క్రిస్టియన్ మైనారిటీ అధ్యక్షులు సువార్త రాజు, ఎర్రినమ్మ తల్లి గుడి చైర్మన్ లండ రమణ, 34వ వార్డ్ అధ్యక్షులు అలుపన కనకా రెడ్డి ,లింగం శ్రీను, అరుగుల రాజు, బోర శ్రీనివాస్ రెడ్డి, అజయ్ తదితరులు పాల్గొన్నారు.

## కనీస సౌకర్యాలు లేకున్న ఉపాధి పనులు ఏపీ గిరిజన సమాఖ్య జిల్లా ప్రధాన కార్యదర్శి కూడ రాధాకృష్ణ,పృధ్వి

అల్లూరి జిల్లా :-ఉపాధి పనుల్లో కనీస సౌకర్యాలు,భద్రత లేకుండా భారీ ఎండలతో పనులు చేయవలసి వస్తుందని ఏపీ గిరిజన సమాఖ్య జిల్లా ప్రధాన కార్యదర్శి కూడ రాధాకృష్ణ , పృధ్వి ఒక ప్రకటనలో డిమాండ్ చేశారు. వారు మాట్లాడుతూ అల్లూరి జిల్లా ఏజెన్సీ 11 మండలాలలో ఆదివాసులకు ఉపాధి పనుల కోసం పనిముట్లు, మంచినీరు, టెంట్, మెడికల్ కిట్టు తదితర సౌకర్యాలు కల్పించవలసి ఉన్నప్పటికీ, ఎటువంటి సౌకర్యాలు కల్పించకుండా, వారికి కనీస భద్రత లేకుండా ముమ్మర ఎండతో పనులు చేపించుకుంటున్నారని వారు ఒక ప్రకటనలో డిమాండ్ చేశారు. ఈరోజు తమ గ్రామమైన పెదబయలు మండలం గోమంగి పంచాయతీ సరియపల్లి కోలనీ మేము ఉపాధి పనులు చేయటం జరిగిందని అందులో ఎటువంటి సౌకర్యాలు లేకుండా అధికారులు ఉపాధి పనులు చేపిస్తున్నారని తక్షణమే అధికారులు ప్రభుత్వ స్పందించి, ఉపాధి పనుల సమయంలో వారికి కావలసిన అన్ని సదుపాయాలు కల్పించాలని వారికి ప్రకటనలో డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో కే లాలి బాబు, సురేష్ కుమార్, వెంకటరమణ, కొండబాబు, కళ్యాణం, కోటి బాబు ఆర్ సింహాచలం తదితరులు పాల్గొన్నారు.

## మహిళలు పాలకులను ప్రశ్నించే చైతన్యాం వచ్చినపుడే సమాజంలో మార్పు వస్తుంది

గన్నవర:మహిళలు ప్రశ్నించే స్థాయికి ఎదిగినప్పుడే మహిళాదినోస్తవంజరుపుకోవాలనిజడ్పిటిసిఅన్నవరపు ఎలిజాబెత్ రాణి అబిప్రాయం వ్యక్తంచెసారు.వైస్సార్సీపీ గన్నవరం నియోజకవర్గం మహిళ కమిటీ ఆధ్వర్యంన గన్నవరం జడ్పీటీసీ కార్యాలయంలో అంత్రజాతీయ మహిళ దినోత్సవంను మహిళ సంఘము జిల్లా కార్యదర్శి సురెడ్డి మాణిమ్మ అధ్యక్షతన జరిగిన సభలోఎలిజబెత్ రాణి మాట్లాడుతూ ప్రభుత్వం ఇచ్చిన ప్రతి హామీ పైన మహిళలు ప్రశ్నించే చైతన్యం అలవర్చుకోవలని పిలుపు నిచ్చారు.అప్పుడు మాత్రమే మహిళల మీద దాడులు హత్యలు, అత్యాచారాలు, తగ్గుతాయి అని అన్నారు.అలాగే మంచి విద్యా ఉద్యోగాలు మన హక్కులు సాధించా వచ్చు అన్నారు. ప్రస్తుత ఎన్ డి ఏ ప్రభుత్వం ఎన్నికల ముందు ప్రతి మహిళకు ఇంటిలో ఎంతమాంది ఉంటే అంతా మందికి పెన్సన్, ఉచిత బస్సు, రైతులకు రాయితీ, లాంటి అనేక పధకాలు అమలు చేస్తానని చెప్పి ఇప్పుడు ఒక్కటి కూడా అమలు చేయటం లేదు అందుకే పాలకులను ప్రతి మహిళ ప్రశ్నించాలని విజ్ఞప్తి చేస్తున్నాను అని అన్నారు.అమలు చేయకపోగా రెడ్ బుక్ రాజ్యాంగంను ప్రశ్నించే వైస్సార్సీపీ నాయకులను

## మహిళల భద్రతకు ప్రభుత్వ ప్రాధాన్యం



నవసారి : గడచిన పది సంవత్సరాల్లో తన ప్రభుత్వం మహిళల భద్రతలకు అగ్ర ప్రాధాన్యం ఇచ్చిందని, అత్యాచారం వంట దారుణ నేరాలకు మరణశిక్ష పడేలా చట్టాలను సవరించిందని ప్రధాని నరేంద్ర మోడీ శనివారం వెల్లడించారు. అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా నవసారి జిల్లా వన్సీ బోర్సి గ్రామంలో భారీ జన సమూహాన్ని ఉద్దేశించి ప్రధాని మోడీ ప్రసంగిస్తూ, మహిళల నాయకత్వంలోని అభివృద్ధి మార్గంలో భారత్ నడుస్తోందని తెలియజేశారు. 'ఒక బాలిక (ఇంటికి) ఆలస్యంగా తిరిగివచ్చినప్పుడు ఆమె తల్లిదండ్రులు ప్రశ్నలు అడుగుతుంటారు, కానీ ఒక బాలుడు ఆలస్యంగా వస్తే వారు అలా అడగరు- వారు అడగవలసిందే. గడచిన దశాబ్దంలో మేము మహిళల క్షేమం, భద్రతకు అత్యధిక ప్రాధాన్యం ఇచ్చాం. మహిళలపై నేరాల కట్టడికి మేము నిబంధనలు, చట్టాలు మార్చాం' అని ఆయన తెలిపారు.'అత్యాచారం వంటి హీనమైన నేరాలకు మరణశిక్ష విధించేందుకు నా ప్రభుత్వం చట్టాన్ని మార్చింది' అని ప్రధాని మోడీ చెప్పారు. 'మహిళల గౌరవానికి, సౌకర్యాలకు మా ప్రభుత్వం అత్యధిక ప్రాముఖ్యం ఇస్తోంది' అని ఆయన చెప్పారు. గ్రామీణ ప్రాంతాల్లో మహిళలకు సాధికారత కల్పించవలసిన అగత్యం ఉందని ప్రధాని ఉద్ఘాటించారు, 'దేశం ఆత్మ గ్రామాల్లో నివసిస్తుంటుందని (మహాత్మా) గాంధీజీ చెబుతుండేవారు. మహిళలు మన గ్రామీణ ప్రాంతాల ఆత్మ అని, గ్రామీణ భారతం ఆత్మ గ్రామీణ మహిళల సాధికారతలో నివసిస్తుంటుందని నేను దానికి జోడించాలని ఆకాంక్షిస్తున్నాను' అని మోడీ తెలియజేశారు. 'మా ప్రభుత్వం మహిళల కోసం పని చేస్తోంది, మేము వేలాది మరుగుదొడ్లు నిర్మించి, మహిళలకు గౌరవం ఇచ్చాం. మా ప్రభుత్వం ట్రిపుల్ తలాక్‌కు వ్యతిరేకంగా కఠిన చట్టాలు తీసుకువచ్చి, లక్షలాది మహిళల జీవితాలు విచ్ఛిన్నం కాకుండా వారికి రక్షణ కల్పించింది' అని మోడీ తెలియజేశారు. అమూల్, లిజ్జత్ పాపడ్ వంటి బ్రాండ్లు మహిళల సారథ్యంలోని విజయవంతమైన వ్యాపారాలకు తార్కాణాలు అని గుజరాత్‌లో 'లాఖ్‌పతి దీదీ సమ్మేళన్'లో ప్రధాని మోడీ పేర్కొన్నారు. ప్రధాని మోడీ తన ప్రసంగం ఆరంభంలో తాను ప్రపంచంలోనే అత్యంత సంపన్న వ్యక్తిని అని, ఎందుకంటే తనకు కోట్లాది మంది తల్లులు, సోదరీమణుల ఆశీస్సులు ఉన్నాయని చెప్పారు.

## కాంగ్రెస్‌లో కొందరు బిజెపి కోసం పని చేస్తున్నారు



అహ్మదాబాద్ : కాంగ్రెస్ పార్టీలో ఉంటూ భారతీయ జనతా పార్టీ (బిజెపి) కోసం పని చేస్తున్న నేతలు, కార్యకర్తలను ఏరివేయవలసిన అవసరం ఉందని కాంగ్రెస్ మాజీ అధ్యక్షుడు రాహుల్ గాంధీ శనివారం స్పష్టం చేశారు. అటువంటి వారిపై కఠిన చర్య తీసుకుంటామని, వారి తొలగింపు కూడా జరుగుతుందని రాహుల్ హెచ్చరించారు. తన రెండు రోజుల గుజరాత్ పర్యటన రెండవ రోజు శనివారం అహ్మదాబాలో పార్టీ కార్యకర్తలను ఉద్దేశించి రాహుల్ మాట్లాడుతూ, పార్టీ ప్రథమ కర్తవ్యం రెండు గ్రూపుల కాంగ్రెస్ కార్యకర్తలు, నేతలను వేరు చేయడం అని, తమ గుండెల్లో పార్టీ సిద్ధాంతాన్ని మోస్తూ, ప్రజలకు దన్నుగా ఉండేవారు ఒక గ్రూపు అని, ప్రజలకు దూరంగా జరిగిన వారు రెండవ గ్రూపు అని, 'వారిలో సగం మంది బిజెపితో ఉన్నారు' అని చెప్పారు. 2027 అసెంబ్లీ ఎన్నికలే లక్షంగా రాహుల్ గుజరాత్ పర్యటనకు వచ్చారు.పార్టీ రాష్ట్ర శాఖలో పెద్ద ఎత్తున మార్పులు చేర్పులు చేయనున్నట్లు ఆయన సూచనప్రాయంగా చెప్పారు. బిజెపి ఓటమికి పటిష్ఠమైన ప్రణాళిక రూపొందిస్తామని ఆయన హామీ ఇచ్చారు. 'గుజరాత్ కాంగ్రెస్ నాయకత్వంలో, కార్యకర్తల్లో రెండు రకాల వ్యక్తులు ఉన్నారు. ఒక రకం వ్యక్తులు ప్రజల పట్ల నిజాయతీతో ఉంటూ, వారి కోసం పోరాడుతూ, వారిని గౌరవిస్తూ, కాంగ్రెస్ సిద్ధాంతం తమ గుండెల్లో నిలుపుకొని ఉన్నవారు. రెండవ రకం వ్యక్తులు ప్రజలకు దూరంగా ఉంటూ, వారిని గౌరవించనివారు, వారిలో సగం మంది బిజెపితో కలసి ఉన్నారు' అని రాహుల్ వివరించారు. ఆ రెండు వర్గాల వారిని ఏరివేయడం పార్టీ ప్రథమ బాధ్యత అని, అటువంటి వ్యక్తులను తొలగించడం వంటి కఠిన చర్యనైనా తీసుకుంటామని లోక్‌సభలోని ప్రతిపక్ష నాయకుడు రాహుల్ హెచ్చరించారు. ఆ రెండు వర్గాల వారిని వేరు చేయనంత వరకు గుజరాత్ ప్రజలు పార్టీని విశ్వసించబోరని ఆయన అన్నారు. రాష్ట్ర ప్రజలు వలల్లో చిక్కుకున్నారని, వజ్రాలు, జౌళి, పింగాణీ పరిశ్రమలు అస్తవ్యస్తంగా ఉన్నాయని రాహుల్ ఆరోపించారు. 'గుజరాత్ రైతులను చూడండి. వారు కొత్త లక్షం కోసం అర్రులు చాస్తున్నారు. గడచిన 2025 సంవత్సరాల లక్షం విఫలమైంది, కాంగ్రెస్ ఆ లక్షాన్ని తేలికగానే సమకూరుస్తుంది. కానీ, ఆ రెండు రకాల వ్యక్తులను ఏరివేయనంత వరకు అది సాధ్యం కాదు' అని ఆయన అన్నారు. కాంగ్రెస్ మూడు దశాబ్దాలకు పైనుంచి గుజరాత్‌లో అధికారంలో లేదని, తాను ఎప్పుడు రాష్ట్రాన్ని సందర్శించినా, ఎన్నికల గురించే చర్చలు సాగుతుంటాయని ఆయన చెప్పారు. 'అయితే, అసలు ప్రశ్న ఎన్నికల గురించి కాదు, మన బాధ్యతలను మనం నెరవేర్చనిదే గుజరాత్ ప్రజలు ఎన్నికల్లో మనల్ని గెలవనివ్వరు. మన బాధ్యతలు నెరవేర్చేంత వరకు మనకు ప్రభుత్వాన్ని ఇవ్వవలసిందిగా ప్రజలను మనం కోరకూడదు. మన బాధ్యతలను మనం పరిపూర్తి చేసిన రోజు గుజరాత్ ప్రజలు అందరూ మనకు మద్దతు ఇస్తారని గ్యారంటీ ఇవ్వగలను' అని రాహుల్ చెప్పారు.

## భట్టి లేఖపై స్పందించిన కిషన్ రెడ్డి ముందుగా చెప్పాలి కదా..



హైదరాబాద్: ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క రాసిన లేఖపై కేంద్రమంత్రి కిషన్ రెడ్డి స్పందించారు. ఎంపిల సమావేశంపై లేఖ పంపినందుకు భట్టికి ధన్యవాదాలు తెలిపారు. ఎంపిల మీటింగ్ కు బిజెపి నుంచి హాజరుకాలేకపోతున్నామని,రాష్ట్ర ప్రభుత్వం నుంచి వచ్చిన లేఖ ఆలస్యంగా అందడంతో పార్టీలో చర్చించుకునే సమయం లేదన్నారు. ఇప్పటికే తమకు ఎన్నో అధికారిక కార్యక్రమాలు ఖరారయ్యాయని వివరించారు. భవిష్యత్ లో సమావేశం నిర్వహించాలనుకుంటే కాస్త ముందుగా తెలియజేయగలరని కోరారు. తెలంగాణ అభివృద్ధికి కేంద్రం కట్టుబడి ఉందని కిషన్ రెడ్డి స్పష్టం చేశారు. కాసేపట్లో ప్రజాభవన్ లో ఆల్ పార్టీ ఎంపిల సమావేశం జరగనుంది. కేంద్రం దగ్గర పెండింగ్ లో ఉన్న రాష్ట్ర సమస్యలపై చర్చించనున్నారు. పార్లమెంట్ లో తెలంగాణ ఎంపిలంతా గళమెత్తాలని రాష్ట్ర ప్రభుత్వం కోరనుంది. డిప్యూటీ సిఎం భట్టి విక్రమార్క అధ్యక్షతన సమావేశం జరగనుంది. ముఖ్య అతిథిగా సిఎం రేవంత్ రెడ్డి హాజరుకానున్నారు. ఇప్పటికే బిజెపి ఎంపిలకు ప్రభుత్వం ఆహ్వానం పంపిన విషయం తెలిసిందే.

## మహిళలు అభివృద్ధి పథంలో ముందుకు: పొన్నం



హైదరాబాద్: ఎంజిబిఎస్ బస్ స్టేషన్ ప్రయాణికులతో మాట్లాడి సమస్యలు అడిగి తెలుసుకున్నారు మంత్రి పొన్నం ప్రభాకర్. ప్రతిభ కనబర్చిన ఆర్టిసి ఉద్యోగులను సత్కరించారు. మహిళా దినోత్సవ సందర్భంగా ఆర్టిసి బస్సులో ప్రయాణించారు. ఎంజిబిఎస్ బస్ స్టేషన్ లో మహిళా ప్రయాణికులకు గులాబీ పూలు, స్వీట్లు ఇచ్చి శు భాకాంక్షలు తెలిపారు. బస్సులో ప్రయాణికులతో ముచ్చటిస్తూ.. బస్సు ప్రయాణంలో తలెత్తుతున్న ఇబ్బందులలను ప్రయాణికులను అడిగి తెలుసుకున్నారు. అంతేగాక తెలంగాణ ప్రభుత్వం పక్షాన మహిళలకు అత్యంత ప్రాధాన్యత ఇచ్చే కార్యక్రమాలు జరుగుతున్నాయని, మహిళలు అందరూ వాటిని ఉపయోగించు కొని అభివృద్ధి పథంలో ముందుకు సాగాలని పొన్నం ప్రభాకర్ ఆకాంక్షించారు. ఇప్పటి వరకూ 150 కోట్లమంది మహిళలు ఆర్టిసిలో ఫ్రీగా ప్రయాణించారు. ఎంజిబిఎస్ నుంచి ఫలక్ నుమా వరకు బస్సులో పొన్నం ప్రభాకర్ ప్రయాణించారు.

# ఔషధాల తయారీలో నాణ్యత ప్రమాణాలు ముఖ్యం



భారత్ నుంచి వచ్చే ఫార్మాస్యూటికల్స్‌తో సహా అనేక కేటగిరీల దిగుమతులపై 25% టారిఫ్ విధిస్తామని అమెరికా అధ్యక్షుడు ట్రంప్ హెచ్చరించడం అనేక ప్రకంపనలకు దారితీస్తోంది. ఇలాంటి ప్రతీకార సుంకాలవల్ల భారత్‌లోని ఫార్మారంగానికి ఎదురయ్యే సమస్యలు ఎలా ఉన్నా అమెరికా ఆరోగ్య భద్రతా వ్యవస్థకే ఎక్కువ నష్టం కలుగుతుందని అనేక మంది నిపుణులు ఉదహరిస్తున్నారు. భారత్‌నుంచి అమెరికాకు ఎగుమతి అయ్యే ఫార్మా ఉత్పత్తుల్లో జనరిక్, భారీ డ్రగ్స్, వ్యాక్సిన్లు, కేన్సర్, ఇతర సంక్లిష్ట వ్యాధుల నివారణకు అవసరమయ్యే బయోసిమిలర్స్ ఉంటాయి. అమెరికాలో ప్రిస్క్రైబ్ చేసిన సగానికి మించి జనరిక్ ఔషధాలు భారత్‌నుంచి ఎగుమతి అవుతున్నవే. భారత్, చైనా నుంచి అమెరికాకు ఎగుమతి అయ్యే అతి చవకైన జనరిక్ ఔషధాలవల్ల అమెరికా ఆరోగ్యభద్రతా వ్యవస్థ 2022లో 408 బిలియన్ డాలర్ల వరకు ఆదా చేయగలిగింది. భారత్‌కు చెందిన 50 బిలియన్ డాలర్ల ఫార్మా పరిశ్రమకు చెందిన సగానికి సగం ఎగుమతులు ప్రపంచం మొత్తం ఎగుమతుల్లో మూడో స్థానంలో ఉన్నాయి. ఈ నేపథ్యంలో భారత్ నుంచి దిగుమతి అయ్యే ఫార్మా ఉత్పత్తులపై అత్యధిక సుంకాలు విధించడం కేవలం భారత ఔషధ కంపెనీలకే కాదు, అమెరికా ప్రజారోగ్య వ్యవస్థపై కూడా తీవ్ర పరిణామాల ప్రభావం చూపించే అవకాశం కనిపిస్తోంది. అయితే ఈ పరిస్థితుల్లో భారత ఫార్మారంగం తాను ఉత్పత్తి చేసే ఔషధాల నాణ్యతలో ఎలాంటి కళంకం లేకుండా ఉన్నత ప్రమాణాలు పాటించవలసి ఉంది. గతంలో భారత్‌లో తయారైన ఔషధాలు రోగులపై దుష్పరిణామాలు కలిగిస్తున్నాయని విదేశాల్లో చెడ్డపేరు తీసుకొచ్చిన సంఘటనలు జరిగాయి. కామెరాన్, గాంబియా, ఉజ్బెకిస్థాన్ దేశాల్లో పిల్లల మరణాలకు భారత్ నుంచి వచ్చిన ఔషధాల వాడకమే కారణమైందన్న అప్రతిష్ఠ వచ్చింది. గాంబియాలో దగ్గు, జలుబునుంచి ఉపశమనం పొందడానికి వాడే సిరప్‌లతో 66 మంది చిన్నారులు మృత్యువాతపడడం సంచలనం కలిగించింది. భారత్‌లో ఓ కంపెనీ తయారు చేసిన సిరప్‌లే చిన్నారులను బలి తీసుకున్నాయని ప్రపంచ ఆరోగ్య సంస్థ వెల్లడించింది. ఈ సిరప్‌ల వల్లనే అనేక మంది కిడ్నీలు దెబ్బతిన్నాయని పేర్కొంది. అంతేకాదు ఈ మందుల దుష్ఫలితాలపై ఇతర దేశాలను కూడా హెచ్చరించింది. భారత్‌లోని హర్యానాలో మైడెన్ ఫార్మా స్యూటికల్స్ తయారు చేసిన సిరప్‌లే చిన్నారులను బలిగొన్నాయని సాక్షాత్తు ప్రపంచ ఆరోగ్య సంస్థ డైరెక్టర్ జనరల్ టెడ్రోస్ అధనోమ్ వెల్లడించడం చెప్పుకోతగ్గది. దీనిపై ఆనాడు భారత ప్రభుత్వం దర్యాప్తు చేపట్టి చిన్నారుల మృతికి కారణమైన సిరప్‌లను ఆ సంస్థ అసలు భారత్‌లోనే విక్రయించలేదని, కేవలం విదేశాలకు ఎగుమతి చేయడానికే తయారు చేశారని ప్రకటించింది. దీన్ని బట్టి విదేశాలకు భారత్ నుంచి ఎగుమతి అవుతున్న ఔషధాల్లో నాణ్యత ఎంత లోపభూయిష్టంగా ఉంటోందో వెల్లడవుతోంది. ఈ పరిస్థితుల్లో భారత్‌లో ఔషధాల తయారీ నాణ్యతపై దృష్టి కేంద్రీకరించవలసి ఉంటుందని నిపుణులు సూచిస్తున్నారు. ప్రస్తుతం ట్రంప్ విధించిన 25% టారిఫ్‌ల ప్రభావ అవకాశాలను దేశీయ ఔషధ పరిశ్రమ అర్థం చేసుకుంటున్న తరుణంలోనే మరో కళంకం తెరపైకి వచ్చింది. ముంబై కేంద్రంగా ఉన్న ఏవియో ఫార్మాస్యూటికల్స్ విదేశాల్లో అక్రమంగా ఔషధాలను విక్రయిస్తోందని బయటపడడం, దీనిపై దర్యాప్తు ప్రారంభం కావడం ఆలోచించవలసిన అంశం. ఈ కంపెనీ పశ్చిమాఫ్రికా దేశాల్లో తమకు విక్రయించే లైసెన్సు లేకున్నా ఓపియాయిడ్స్ (నల్లమందు గసగసాల మొక్కలో లభించే సహజ పదార్థాల నుంచి ఉత్పన్నమయ్యే ఔషధాలు)ను ఎగుమతి చేస్తున్నట్టు బిబిసి పరిశోధనలో బయటపడింది. ఈ నివేదికతో నైజీరియా, ఘనా, కోటే డి ఐవోయిర్ తదితర దేశాల ప్రజారోగ్యవ్యవస్థల్లో ఆందోళన చెలరేగింది. ఏవియో సంస్థ టాపెంటాడోల్ అనే స్ట్రాంగ్ ఓపియాయిడ్‌తో, కండరాల సడలింపునకు వాడే ఔషధం కారిసోప్రోడాల్‌తో కలిపి తయారు చేస్తున్నట్టు బయటపడింది. ఈ మాత్రల దిగుమతులను నైజీరియా 2018లో నిషేధించిన తరువాత భారత్‌లో కూడా దీనిపై నియంత్రణ చర్యలు మరింత కఠినతరం చేశారు. అన్ని రకాల అనుమతులు లేని టాపెంటాడోల్, కారిసోప్రోడాల్ కాంబినేషన్ల ఎగుమతులకు క్లియరెన్స్ సర్టిఫికెట్లను ఫిబ్రవరి 21న ఇండియా డ్రగ్స్ స్టాండర్డ్ కంట్రోల్ ఆర్గనైజేషన్ ఉపసంహరించింది. అనేక సంవత్సరాలుగా భారత్‌లో తయారవుతున్న ఔషధాలు విషపూరితమని అమెరికా ఫుడ్ అండ్ డ్రగ్ అడ్మినిస్ట్రేషన్ అభ్యంతరాలు చెప్పడంతో విదేశాల్లో తిరస్కారం ఎదురైంది.ఔషధాల తయారీలో నాణ్యత ప్రమాణాలు పాటించకపోవడం, సమగ్రత లోపించిన డేటా, నిబంధనల ఉల్లంఘన ఫలితంగా ఔషధ ఉత్పతులు చెల్లుబాటు కావడంలేదు.

# ఇది వినోదం కాదు విషాదాంతం




ఆన్‌లైన్ బెట్టింగ్ మాయాజాలంలో ఎన్నో కుటుంబాలు బలైపోతున్నాయి. ఈ బెట్టింగ్ యాప్‌లను వ్యసనంగా మార్చుకుని అధిక వడ్డీలకు అప్పులు చేసిన భారీ మొత్తంలో కూరుకుపోతున్నారు. మొబైల్ ఓపెన్ చేస్తే చాలు వన్ ఎక్స్‌బెట్, మెగాపరి, మోస్ట్‌బెట్, పరిపీన, పరిమ్యాచ్, 10 సిఆర్‌ఐసి, మెల్‌బెట్, మేట్‌బెట్, 1 ఎక్స్‌బెట్, బిసి డాట్ గేమ్, 22 వైట్, రాజా బెట్, స్టేక్ డాట్ కమ్, డఫ్ఫాబెట్ వంటి ఎన్నో అఫీషియల్, అనఫీషియల్ ఆన్‌లైన్ బెట్టింగ్ యాప్స్ పుట్టగొడుగుల్లా పుట్టుకొస్తున్నాయి. యూట్యూబ్ సోషల్ మీడియా, పలు వెబ్‌సైట్లలో రూ. 100 పెడితే రూ. 1000 ఇస్తామంటూ బెట్టింగ్ యాప్స్ యాడ్ పేరుతో మోసం చేస్తున్నారు. కొత్త కస్టమర్లకు మొదట్లో రూ. 100 కు రూ. 200, 1000 కు రూ. 2000, రూ. 3000 ఇస్తూ మెల్లగా యువతను ఈ ఊబి లోకి దింపుతున్నారు. ప్రస్తుతం యువత పగలు, రాత్రి తేడా లేకుండా 24 గంటలూ ఆన్‌లైన్ బెట్టింగ్ గేమ్స్‌లో కూరుకుపోతున్నారు. గతంలో ఈ వ్యసనం కొంతమంది యువతకే పరిమితం కాగా, ఇప్పుడు అది ప్రభుత్వ ఉద్యోగులు, సాఫ్ట్‌వేర్ ఇంజినీర్లు, బ్యాంకర్లు, ఇలా తేడాలేకుండా ప్రతి ఒక్కరూ బెట్టింగులు ఆడుతున్నారు. అయితే ఈ బెట్టింగులు ఆడేవారిలో 99 శాతం మంది చేతులు కాల్చుకుని ఆర్థికంగా చితికిపోతున్నారు. ఆన్‌లైన్ బెట్టింగ్‌లో భారీగా సంపాదించవచ్చని అనుకుంటున్నారు. అప్పులు తీర్చే అవకాశం లేక కుటుంబమంతా ఆత్మహత్య చేసుకున్న సంఘటనలు ఎన్నో జరుగుతున్నాయి. ఇలా ఎందుకు జరుగుతోందో పోలీసులు దర్యాప్తులు చేస్తున్నారు. అసలు ఇంత జరిగినా పోలీసులను ఎందుకు బాధితులు ఆశ్రయించడం లేదన్న ప్రశ్నలు ఎదురవుతున్నాయి. సైబర్ మోసాలు, బెట్టింగ్‌ల్లో దురాశ ఉన్నచోటే ఎదురుదెబ్బ తగులుతుంది. డబ్బులకు ఆశపడి స్తోమతకు మించి డబ్బులు పెడుతూ భారీగా మోసపోతున్నారు. రూ. 10 వేలు అయితే అదృష్టం కలిసి వస్తుందని రూ. లక్ష బెట్టింగ్ కడుతున్నారు. ఈ మధ్యకాలంలో చాలామంది యువకులు కష్టపడి పనిచేసి డబ్బులు సంపాదించడం కన్నా అడ్డదారులు తొక్కడం లేదా బెట్టింగ్‌ద్వారా డబ్బులను సంపాదించేందుకు తెగ ప్రయత్నాలు చేస్తున్నారు. అయితే ఇందులో విజయం సాధిస్తే సరి. లేకపోతే చివరకు వారి జీవితాలే అర్థంతరంగా ముగిసిపోతున్నాయి. ఉదాహరణకు ఖమ్మం ఖానాపురం హవేలీకి చెందిన ఓ యువకుడు హైదరాబాద్‌లోని ఓ ప్రైవేట్ సంస్థలో ఉద్యోగం చేస్తున్నా, ఆన్‌లైన్, ఆఫ్‌లైన బానిసై రూ. 20 లక్షల వరకు అప్పులు చేశాడు. తండ్రి సుమారు రూ. 5 లక్షల వరకు అప్పు తీర్చినా, మిగతా అప్పులు తీర్చాలని ఒత్తిళ్లు రావడంతో భరించలేక ఫిబ్రవరి 17 వతేదీ అర్ధరాత్రి ఇంట్లో ఉరేసుకుని చనిపోయాడు. కామారెడ్డిలో ఆన్‌లైన్ బెట్టింగ్‌లో రూ. 80 లక్షలకు పైగా కోల్పోయి, అప్పుల బాధలో మునిగిపోయిన సాఫ్ట్‌వేర్‌ఉద్యోగి చివరికి ఫిబ్రవరి 18న ఆత్మహత్య చేసుకున్నాడు. గత ఏడాది అక్టోబరులో తెలంగాణ నిజామాబాద్ జిల్లాలో ఆన్‌లైన్ జూదం కోసం కొడుకు చేసిన రూ. 30 లక్షల అప్పులు తీర్చలేకపోవడంతో తల్లిదండ్రులతోపాటు కుమారుడు ఇంట్లో ఉరి వేసుకుని ఆత్మహత్య చేసుకున్నారు. గత ఏడాది రంగారెడ్డి జిల్లా ఇబ్రహీంపట్నంలో ఆన్‌లైన్ బెట్టింగ్‌లో డబ్బు పోగొట్టుకుని 25 ఏళ్ల వ్యక్తి ఆత్మహత్య చేసుకున్నాడు. వరంగల్ జిల్లా వర్ధన్నపేట మండలం బండవుతాపురం గ్రామానికి చెందిన 25 ఏళ్ల యువకుడు పబ్జి గేమ్ ద్వారా, ఆన్‌లైన్ గేమ్ ద్వారా మూడు లక్షలు పోగొట్టుకుని ఆత్మహత్య చేసుకున్నాడు. వర్ధన్నపేట మండలంలో గత ఏడాది రెండు నెలల వ్యవధిలోనే ఇద్దరు యువకులు ఆన్‌లైన్ బెట్టింగ్‌కు బలైపోవడం దయనీయం. ఇలాంటి విషాదాంత సంఘటనలు ఎన్నో జరుగుతున్నాయి. దేశంలో 1867లో పబ్లిక్ గాంబ్లింగ్ యాక్ట్ వచ్చింది. దీని ప్రకారం పోలీసులు చర్యలు తీసుకోవచ్చు. అయితే ఈ చట్టంలో గాంబ్లింగ్ నిర్వచనంపై గందరగోళం నెలకొంది. ఇందులో గేమ్ ఆఫ్ స్కిల్, గేమ్ ఆఫ్ ఛాన్స్ అనే నిర్వచనాలు వేర్వేరుగా ఉన్నాయి. గేమ్ ఆఫ్ స్కిల్ పరిధి లోకి చదరంగం వంటి వ్యూహాత్మకమైన, మేధాశక్తి సామర్థంతో కూడిన క్రీడలు వస్తాయి. దీనికి విరుద్ధంగా డైస్ లేదా లాటరీలు, పూర్తిగా అదృష్టంపై ఆధారపడేవి గేమ్స్ ఆఫ్ ఛాన్స్ కేటగిరిలోకి వస్తాయి. నైపుణ్యానికి, అదృష్టానికి మధ్య రేఖ అస్పష్టంగా ఉంది. ఈ సంక్లిష్టతను అనుకూలంగా మార్చుకుని ఆన్‌లైన్ బెట్టింగ్, ఆన్‌లైన్ గాంబ్లింగ్ దేశంలో చాలా వేగంగా విస్తరిస్తోంది. ఇవన్నీ స్కిల్ గేమ్స్ కిందనే పరిగణించడం పరిపాటి అయింది. చాలా కేసుల్లో ఈ కంపెనీలకు వెనుక చైనా పెట్టుబడుల మద్దతు ఉంటోంది. ఈ విధంగా విదేశీ నిధుల బానిసత్వం మన యావత్ భారతదేశాన్ని చుట్టివేస్తుండటం ఆందోళన కలిగిస్తోంది. ఈ సమస్య పరిష్కారం కావాలంటే ఈనాటి ఆన్‌లైన్ గాంబ్లింగ్‌ను సమర్థంగా నియంత్రించగలిగేలా చట్టాలను రూపొందించవలసి ఉంది. బెట్టింగ్‌కు డబ్బు ఖర్చుపెట్టడాన్ని అడ్డుకోవాలి. అయితే ప్రభుత్వం ఈ సమస్యను తీవ్రంగా తీసుకోవడం లేదు. ఆన్‌లైన్ గేమింగ్ ద్వారా వచ్చే ఆదాయంపై ప్రభుత్వం టాక్సులు విధించడం ద్వారా దీని మార్గాన్ని చట్టబద్ధత చేస్తోంది. కేవలం ఆదాయం తెచ్చే పరిశ్రమగా చూస్తూ ఉండకుండా విధానకర్తలు దీని చీకటి కోణాన్ని కూడా పరిశీలించాలి. డ్రగ్స్ కన్నా గాంబ్లింగ్ అన్నది అధ్వాన మైన వ్యసనమని మహాత్మా గాంధీ ప్రబోధించారు. ఎందుకంటే గాంబ్లింగ్ వల్ల వచ్చే హాని శాశ్వతం. ఇది కుటుంబాన్ని సమాజాన్ని గుల్లచేస్తుంది. నేడు ఈ సామాజిక రుగ్మత మొబైల్ ఫోన్లు, కంప్యూటర్ల ద్వారా అందంగా ప్రత్యక్షమవుతోంది. దీన్ని ఎలాగైనా మనం నియంత్రించక తప్పదు.

## చర్చలకు సిద్ధమంటూ ఖమేనీకి ట్రంప్ లేఖ

## రష్యాపై ఆంక్షలు, టారిఫ్‌ల అంశం పరిశీలన

వాషింగ్టన్ : ఇరాన్‌తో అణు ఒప్పందంపై చర్చలు జరపాలని భావిస్తున్నట్లు అమెరికా అధ్యక్షుడు ట్రంప్ తెలిపారు. ఈ మేరకు ఆయన ఇరాన్ నాయకత్వానికి గురువారం ఒక లేఖ రాశారు. దీనివల్ల ఇరాన్‌కే ప్రయోజనాలు వున్నాయని, అందువల్ల వారు చర్చలకు అంగీకరిస్తారని భావిస్తున్నట్లు ఫాక్స్ బిజినెస్ నెట్‌వర్క్ బ్రాడ్‌కాస్ట్‌కు ఇచ్చిన ఇంటర్వ్యూలో ట్రంప్ శుక్రవారం చెప్పారు. "వారు కూడా ఈ లేఖ రావాలని కోరుకుంటున్నారని అనుకుంటున్నాను. ఎందుకంటే మనం ఇంకో అణ్వాయుధాన్ని అనుమతించలేం. కాబట్టి మనం మరో ప్రత్యామ్నా యాన్ని చూసుకోవాల్సి వుంది." అని ఆయన వ్యాఖ్యానించారు. ఇరాన్ మత పెద్ద ఆయతుల్లా అలీ ఖమేనీని ఉద్దేశించి ఆయన ఈ లేఖ రాశారు.

### రష్యాపై ఆంక్షలు?

ఉక్రెయిన్‌తో కాల్పుల విరమణ, శాంతి ఒప్పందం కుదిరేవరకు రష్యాపై బ్యాంకింగ్ ఆంక్షలు, టారిఫ్‌లు విధించే అంశాన్ని తీవ్రంగా పరిశీలిస్తున్నట్లు ట్రంప్ శుక్రవారం తెలిపారు. ప్రస్తుతానికి ఉక్రెయిన్‌పై రష్యా తీవ్రంగానే దాడులు జరుపుతోందన్న వాస్తవం ప్రాతిపదికగా పై చర్యలను పరిశీలిస్తున్నట్లు చెప్పారు. మరింత జాప్యం జరగకుండా ఇరు దేశాలను చర్చల వేదిక వద్దకు తీసుకురావాల్సి వుందన్నారు.

### కెనడా, మెక్సికో దిగుమతులపై సుంకాల పెంపు నెల రోజుల పాటు వాయిదా

కెనడా, మెక్సికోల నుండి వచ్చిన సరుకులపై సుంకాల పెంపు అమలును ట్రంప్ తాత్కాలికంగా నెల రోజుల పాటు వాయిదా వేశారు. తన నిర్ణయాలు మార్కెట్ సంక్షోభానికి కారణమవుతాయన్న వ్యాఖ్యలను ఆయన కొట్టిపారేశారు. ఆ రెండు దేశాలతో వాణిజ్యమనేది ప్రాంతీయ ఒప్పందం పరిధిలోకి వస్తున్నందున లెవీ విధింపునకు తాత్కాలికంగా విరామం ఇస్తున్నట్లు తెలిపారు. ఈ చర్యతో కంపెనీలకు, వినియోగ దారులకు కొంత ఉపశమనం లభించినట్లైంది. ఎరువుల ఉత్పత్తికి కీలకమైన పొటాష్ కెనడా నుండి వస్తున్నందున దానిపై కొత్తగా విధించిన 25శాతం లెవీని కూడా ట్రంప్ తగ్గించారు. ఏప్రిల్ 2న మరిన్ని ప్రధానమైన చర్యలు వుంటాయని, ఆ రోజు నుండి మెక్సికో,కెనడాలపై ప్రతీకార సుంకాలు అమలవుతాయని తొలుత ట్రంప్ చెప్పారు.

# ఇరాన్‌తో అణు ఒప్పందానికి రెడీ



### విద్యా శాఖ వికేంద్రీకరణకు ఆదేశాలు ?

ఎన్నికల ప్రచారంలో హామీ ఇచ్చినట్లుగా విద్యాశాఖను వికేంద్రీకరించనున్నట్లు ట్రంప్ తెలిపారు. విద్యా శాఖ అధికారాలను రాష్ట్ర ప్రభుత్వాలకు బదలాయించనున్నారు. ఈ మేరకు విద్యా శాఖ మంత్రికి ఆదేశాలు వెళ్లాయి. విద్యా శాఖను వికేంద్రీకరించేందుకు అవసరమైన అన్ని చర్యలు తీసుకోవాలని ఆయన ఆదేశించారు. 1979లో జిమ్మీ కార్టర్ అధ్యక్షుడిగా వున్న సమయంలో విద్యా శాఖ ఏర్పడింది. సెనెట్‌లో 60ఓట్లు అనుకూలంగా రాకపోతే ఈ చర్య అమల్లోకి రాదు. ఈ వార్తలు డెమొక్రాట్లకు ఆగ్రహం తెప్పించాయి. ప్రభుత్వ విద్యా వ్యవస్థపై ఇది దాడి అని ఉపాధ్యాయ సంఘాలు, తల్లిదండ్రులు భావిస్తున్నారు.

### పాలస్తీనియన్ ఖైదీలనూ గౌరవించండి ట్రంప్‌ను కోరిన హమాస్

ఇజ్రాయిల్ విడిచిపెట్టిన పాలస్తీనా ఖైదీలను కూడా గౌరవించాలని హమాస్ అమెరికా అధ్యక్షుడు ట్రంప్‌ను కోరింది. హమాస్ విడుదల చేసిన ఇజ్రాయిల్ ఖైదీలను ట్రంప్ కలిసిన నేపథ్యంలో హమాస్ సీనియర్ నాయకుడు బాసెం నయిమ్ ట్రంప్‌కు శుక్రవారం బహిరంగ లేఖ రాశారు. విడుదలైన పాలస్తీనా రాజకీయ ఖైదీల బాధలను కూడా వినాలని ఆయన కోరారు. ఇజ్రాయిల్ జైళ్లలో ప్రస్తుతం 9,500 మందికిపైగా పాలస్తీనా వాసులు ఖైదీలుగా అనేక ఇబ్బందులను ఎదుర్కొంటున్నారని ఆయన తెలిపారు.